తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
సోమవారం
22 జూలై 2024
సంపుటి : 02
సంచిక : 48
పేజీలు : 10
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



# బోనమెత్తిన లష్కర్

అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం రేవంత్ రెడ్డి

- అంగరంగ వైభవంగా ఉజ్జయినీ మహంకాళి బోనాల జాతర
- వర్షంలోనే అమ్మవారికి బోనం సమర్పించిన మహిళలు
- సందడిగా ఆలయ పరిసర ప్రాంతాలు
- తొలిబోనం సమర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు
- ప్రత్యేక పూజలో గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి
- నేటి భవిష్యవాణికి ఏర్పాట్లు పూర్తి

**తరంగాలు-బేగంపేట**

మహిళల బోనాలు, కోలాటలు, శివసత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలు, డప్పుల దరువులు, యువతీ యువకుల నృత్యాల కోలాహలాలు, ఆనందోత్సవాల నడుమ శ్రీ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి బోనాల జాతర అదివారం కన్నుల పండువగా సాగింది. సికింద్రాబాద్ మహంకాళి అమ్మవారి దర్శనం కోసం వర్షాన్ని సైతం లెక్కచేయకుండా లష్కర్ చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు విచ్చేశారు. -మిగతా 2 లో



# డిప్యూటీ స్పీకర్ పదవి ప్రతిపక్షాలకే ఇవ్వాలి

- పార్లమెంట్‌లో ప్రజల గొంతు వినిపించాలి
- దేశ సమస్యలపై చర్చించాలి
- అఖిలపక్ష సమావేశంలో విపక్షాలు ప్రత్యేక హోదాలపైనా డిమాండ్

**తరంగాలు-న్యూఢిల్లీ**

పార్లమెంట్ వేదికగా తమ గొంతు వినిపించేందుకు అవకాశం ఇస్తామన్న భరోసా ప్రభుత్వం కల్పించాలని ప్రతిపక్షాలు కోరాయి. లోక్‌సభ డిప్యూటీ స్పీకర్ పదవి ప్రతిపక్షాలకు ఇవ్వాలని డిమాండ్ చేశాయి. నేటి నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరగనున్న నేపథ్యంలో ఆదివారం ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ -మిగతా 2 లో




# కేరళలో నిఫా వైరస్

- 14 ఏళ్ల బాలుడి మృతి

**తరంగాలు-తిరువనంతపురం :**

కేరళలోని మలప్పురం జిల్లాకు చెందిన 14 ఏళ్ల బాలుడి ప్రాణాలను నిఫా వైరస్ బలిగొంది. ఈ వైరస్ సోకి కోజికోడ్ ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు మృతి చెందినట్లు రాష్ట్ర ఆరోగ్య మంత్రి వీణా జార్జ్ ఆదివారం తెలిపారు. బాలుడు కార్డియాక్ అరెస్టుతో మరణించినట్లు మంత్రి వెల్లడించారు. నిఫా వైరస్ ఇన్ఫెఫెక్షన్‌తోనే బాలుడు మరణించినట్లు పూణేకు చెందిన నేషనల్ ఇనిస్టిట్యూట్ -మిగతా 2 లో

# కాంగ్రెస్సా..? కాషాయమా..?






- గందరగోళంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు
- మరికొద్ది కాలం వేచిచూసే ధోరణి
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో మారుతున్న రాజకీయ సమీకరణాలు

**తరంగాలు-హైదరాబాద్**

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో దశాబ్దకాలం పాటు రాష్ట్రం, జిల్లా, మండలాలు, స్థానిక సంస్థల్లో తిరుగులేని అధికారంలో ఉన్న బీఆర్ఎస్, ప్రస్తుతం పార్టీ ఫిరాయింపుల జోరుతో ఎదురీదుతోంది. ముఖ్య నాయకులు గులాబీ గూటిని వదలగా.. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సహా మరికొంత మంది కీలక నేతలు సైతం అదే దారిలో నడిచేందుకు రెడీ అవుతున్నారు. అయితే కాంగ్రెస్‌లోకి వెళ్లాలా..? కాషాయం కండువా కప్పుకోవాలా..? అనే డైలామాలో కొందరు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఉంటే, టీడీపీలో చేరేందుకు మరికొందరు ఎమ్మెల్యేలు సన్నాహాల చేస్తున్నట్టు చర్చ నడుస్తోంది. కాంగ్రెస్‌లోనా, బీజేపీలోనా, టీడీపీలోనా అనేది కాసేపు పక్కనపెడితే, కారు దిగడం మాత్రం దాదాపు ఖాయంగా కనిపిస్తుండటంతో జిల్లాలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి.

**పడిపోతున్న బలం**

రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారం కోల్పోవడం, ఎంపీ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలుచుకోకపోవడం, తదితర రాష్ట్ర స్థాయి పరిణామాలు జిల్లా రాజకీయాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో బీఆర్ఎస్‌దే అధికారం, హవా.. ప్రస్తుతం కూడా ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలే కొనసాగుతున్నారు. 2019లో జరిగిన ఎన్నికల్లో టీఆర్ఎస్ (బీఆర్ఎస్) ఐదు ఎమ్మెల్యే సీట్లు దక్కించుకోగా.. అనంతరం పార్టీ ఫిరాయింపులతో ఆ పార్టీ బలం మరింత పెరిగింది. పలువురు కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, ఆయా మండలాలు, నియోజకవర్గాల్లోని కీలక నాయకులు బీఆర్ఎస్‌లో -మిగతా 2 లో



# నేడు, రేపు పలు జిల్లాలకు వర్ష సూచన

- 931 ప్రాంతాల్లో వర్షపాతం
- ఏటూరు నాగారంలో 12 సెంటీమీటర్ల వాన
- ఉమ్మడి వరంగల్ జిల్లాలో పలుచోట్ల భారీ వర్షం

**తరంగాలు-హైదరాబాద్**

రాష్ట్రంలో ఆదివారం ఉదయం 8:30 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు 931 ఆటోమేటిక్ వెదర్ స్టేషన్ల పరిధిలో వర్షపాతం నమోదైంది. రెండు ప్రాంతాల్లో అత్యంత భారీ, 12 చోట్ల భారీ, 303 ప్రాంతాల్లో మోస్తరు, 588 స్టేషన్ల పరిధిలో తేలిక పాటి వర్షపాతం రికార్డయింది. 90 చోట్ల చిరుజల్లులు పడ్డాయి. ములుగు జిల్లా ఏటూరు నాగారం పరిధిలో అత్యధికంగా 12.05 సెంటీమీటర్ల అత్యంత భారీ వర్షం పడింది. రాష్ట్రంలో సోమ, మంగళవారాల్లో ఆదిలాబాద్, కొమ్రంభీమ్ -మిగతా 2 లో



# మణిపూర్‌లో రాక్షసత్వం

## -వ్యక్తి కాల్చివేత

**ఇంఫాల్ :**

మణిపూర్‌లోని ఇంఫాల్ తూర్పు జిల్లాలో ఒక వ్యక్తిని కాల్చిచంపారు.లామ్‌లైన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని టెక్చామ్ శనివారం ఈ హత్య జరిగినట్టు పోలీసులు ఆదివారం వెల్లడించారు. మృతుడ్ని ఆర్‌కె ఫృతిబి సింగ్‌గా గుర్తించారు. కళ్లకు గంతలు కట్టి, చేతులు వెనుకకు కట్టి, అతి సమీపం నుంచి కాల్చిచంపారు. కాగా, -మిగతా 2 లో



# మార్చి నాటికి బ్రాహ్మణవెల్లెంల ప్రాజెక్టు పూర్తి

- ఎస్ఎల్‌బీసీ సొరంగం పనుల పూర్తికి రూ.2,200 కోట్లు మంజూరు
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**తరంగాలు-నార్కట్‌పల్లి**

వచ్చే మార్చి నాటికి బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టును పూర్తి చేస్తామనిరోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్న ఎస్ఎల్‌బీసీ -మిగతా 2 లో

తరంగాలు
Tharangalu Daily News Paper

# బోనమెత్తిన లష్కర్

(మొదటి తరువాయి)

దాంతో ఆలయ పరిసరాలు కళకళలాడాయి. ఉదయం నుంచే వేలాది మంది మహిళలు, భక్తులు, సందర్శకులు అమ్మవారికి బోనాలు సాక, తొట్టెలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఉదయం 9 గంటలకు ఆలయానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆలయ అర్చకులు సీఎంకు స్వాగతం పలికారు. అనంతరం మహంకాళి అమ్మవారికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించి మొక్కు చెల్లించుకున్నారు. ఆయన వెంట మంత్రి పొన్నం ప్రభాకర్, రాజ్యసభ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, నగర సీపీ కె.శ్రీనివాస్ రెడ్డి తదితరులున్నారు. అంతకుముందు మంత్రి పొన్నం ప్రభాకర్ కుటుంబ సభ్యులతో దేవాలయానికి రాగా ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆయన సతీమణి బోనంతో అమ్మవారిని దర్శించుకున్నారు. ఉదయం 3.30 గంటలకు పొన్నం కుటుంబ సభ్యులు మొదటి పూజ నిర్వహించిన అనంతరం సాధారణ భక్తులకు అమ్మవారిని దర్శించుకునేందుకు అవకాశం కల్పించారు. ఆషాఢమాస ప్రతిష్టాత్మకమైన బోనాల్లో భాగంగా శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి బోనాలు సమర్పిస్తారని, అందరికీ అమ్మవారి ఆశీర్వాదం ఉండాలని ప్రార్థిస్తున్నానన్నారు. సకాలంలో మంచి వర్షాలు, పడి పంటలతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నానని మంత్రి తెలిపారు.

**మహంకాళీ అమ్మవారి దర్శనానికి ప్రముఖులు**

శ్రీఉజ్జయినీ మహంకాళి బోనాల సందర్భంగా పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని బోనం సమర్పించారు. మంత్రి సీతక్క, రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, సీహెచ్ మల్లారెడ్డి, శ్రీగణేష్, ముఠాగోపాల్, మాగంటి గోపినాథ్ దర్శించుకున్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు, జీహెచ్ఎంసీ కమిషనర్ అమ్రపాలి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురి శెట్టి, నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి దంపతులు, మహిళ కమిషన్ చైర్మెన్ నేరళ్ల శారద, మాజీ రాజ్యసభ సభ్యులు వీహెచ్ హనుమంతరావు, మాజీ ఎమ్మెల్యే మర్రి శశిధర్ రెడ్డి, వివిధ పార్టీల నాయకులు దర్శించుకున్న వారిలో ఉన్నారు. బోనాల సందర్భంగా సికింద్రాబాద్ ప్రాంతంలో భారీగా ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఆలయ పరిసర ప్రాంతాల్లోని రోడ్ల నుంచి ఇతర మార్గాల వైపు ట్రాఫిక్‌ను మళ్లించారు. అమ్మవారి బోనాల ఉత్సవాల్లో భాగంగా సోమవారం నిర్వహించనున్న రంగం కార్యక్రమానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది.

# డిప్యూటీ స్పీకర్ పదవి ప్రతిపక్షాలకే ఇవ్వాలి

(మొదటి తరువాయి)

అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రతిపక్షాలు నీట్ పేపర్ లీక్, నిరుద్యోగం, ధరల పెరుగుదల, అగ్నివీర్ పథకం రద్దు, లోక్‌సభలో డిప్యూటీ స్పీకర్ పదవి, కన్వయర్ యాత్ర వివాదం వంటి పలు అంశాలను లేవనెత్తాయి. దీనికి ముందు పార్లమెంట్ సమావేశాల నిర్వహణకు సహకరించాలని ప్రభుత్వం అన్ని పక్షాలను కోరింది. ఉభయ సభలు సజావుగా సాగేందుకు ప్రతిపక్షాల సహకారం కావాలని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు కోరిన తర్వాత, సమస్యలను లేవనెత్తడానికి ప్రతిపక్షాలను అనుమతించాలని కాంగ్రెస్ నేత గౌరవ్ గొగోరు అన్నారు. లోక్‌సభలో డిప్యూటీ స్పీకర్ పదవిని ప్రతిపక్షాలకు కేటాయించాలని, ఈ పదవిని ఖాళీగా ఉంచడం సమంజసం కాదని సూచించారు. బీహార్‌కు ప్రత్యేక హోదాపై ఆర్జేడీ, జేడీయూ, ఎల్‌జేపీ, ఏపీ కోసం వైసీపీ, అలాగే ఒడిశా కోసం బీజేడీ డిమాండ్ చేశాయి. మరోవైపు ఏపీకి ప్రత్యేక హోదా ప్రకటించాలని ఎన్డీఏ భాగస్వామ్యపక్షం టీడీపీ డిమాండ్ చేయకపోవడాన్ని కాంగ్రెస్ నేత జైరాం రమేష్ తప్పుపట్టారు. ఈ విషయంపై టీడీపీ ఎందుకు మౌనం వహించిందని ప్రశ్నించారు. ఎన్నికల అనంతరం ఏపీలో చెలరేగుతున్న హింస, ప్రతిపక్షంపై దాడులను వైసీపీ ప్రస్తావించింది.

ఈ సమావేశంలో ప్రభుత్వం తరపున కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, కిరణ్ రిజిజు హాజరు కాగా, కాంగ్రెస్ నేతలు జైరాం రమేష్, గౌరవ్ గొగోరు, కె సురేష్ హాజరయ్యారు. టీడీపీ ఎంపీలు లావు శ్రీకృష్ణ దేవరాయలు, గండి హరీష్, జనసేన ఎంపీ వల్లభనేని బాలశౌరి, వైసీపీ ఎంపీలు విజయసాయి రెడ్డి, మిథున్ రెడ్డి, బీఆర్ఎస్ ఎంపీ కె.ఆర్ సురేష్ రెడ్డి, డీఎంకే ఎంపీలు టి.ఆర్. బాలు, తిరుచ్చి శివ, సీపీఐ(ఎం) ఎంపీ జాన్ బ్రిట్టాస్, సీపీఐ ఎంపీ సంతోష్ కుమార్, ఎల్‌జేపీ నేత, కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్, అనుప్రియ పటేల్, ఎస్పీ ఎంపీ రాం గోపాల్ యాదవ్, ఆప్ ఎంపీ సంజరు సింగ్, ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఓవైసి, ఎన్సీపీ నేత ప్రఫుల్ పటేల్, ఆర్జేడీ ఎంపీ అభరు కుష్వాహ, జేడీయూ ఎంపీ సంజరు ఝూ సహా పలు పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

**నేటి నుంచి పార్లమెంట్ సమావేశాలు**

నేటి నుంచి ప్రారంభమయ్యే సమావేశాల్లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సోమవారం ఆర్థిక సర్వేను, మంగళవారం కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. కాగా నీట్ పేపర్ లీక్ కేసు నుంచి రైల్వే భద్రత వరకు సమస్యలపై ఎన్డీఏ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు ఐక్య ప్రతిపక్షం సిద్ధమైంది. ఆగస్టు 12 వరకు 19 రోజులు ఈ సమావేశాలు జరుగనున్నాయి.

**సజావుగా నడపడం సమిష్టి బాధ్యత : కిరణ్ రిజిజు**

సమావేశం అనంతరం పార్లమెంట్ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు మీడియాతో మాట్లాడారు. దేశవ్యాప్తంగా 44 పార్టీల నుంచి 55 మంది నేతలు సమావేశానికి హాజరైనట్లు తెలిపారు. పార్లమెంటును సజావుగా నడపడం ప్రభుత్వం, ప్రతిపక్షాల సమిష్టి బాధ్యతని ఆయన అన్నారు. పార్లమెంట్ నిబంధనలకు లోబడి ఎలాంటి చర్చకైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కీలకమైన 24 శాఖలకు సంబంధించి స్టాండింగ్ కమిటీలను ఏర్పాటు చేయాలని, వాటికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ డిమాండ్ చేశారు. అంతే కాకుండా వివిధ శాఖల మంత్రులతో ఎంపీలు నేరుగా సంప్రదింపులు జరిపేందుకు వీలుగా సంప్రదింపుల కమిటీలను పునరుద్ధరించాలని అఖిలపక్ష భేటీలో కోరినట్లు ఆయన తెలిపారు.

# కాంగ్రెస్సా..? కాషాయమా..?

(మొదటి తరువాయి)

చేరారు. ప్రస్తుతం కూడా జిల్లాలోని అన్ని అసెంబ్లీ సీట్లు బీఆర్ఎస్ దక్కించుకున్నా.. రాష్ట్రంలో మారిన రాజకీయ పరిణామాలతో అధికారం లేకపోవడంతో నిరాశే మిగిలింది. ఇక మల్కాజిగిరి పార్లమెంట్ సీటును కూడా గెలువలేకపోవడంతో పాటు ఆయా మున్సిపాల్టీలు, కార్పొరేషన్లలో అవిశ్వాసాల పరంపర కొనసాగింది. పలువురు మున్సిపల్ చైర్మెన్లు, చైర్‌పర్సన్లు, మేయర్లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ గూటికి చేరడంతో జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్‌కు బలం పడిపోయింది.

**సురక్షిత పార్టీలవైపు మొగ్గు..**

రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగి ఏడాది కూడా గడవకముందే.. జిల్లాలో రాజకీయ హడావుడి మొదలైంది. రాష్ట్ర అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు గట్టి దెబ్బ తగలడంతో ఆ పార్టీ నాయకులు పార్టీ మారేందుకు సిద్ధమవుతున్నట్టు ప్రచారం జరుగుతోంది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్‌లో చేరితే జిల్లాలో అధికారం కొనసాగించొచ్చనీ, భవిష్యత్‌కు బాటలు వేసుకోవచ్చనే ఆలోచనతో ఆ పార్టీ వైపు ఎక్కువగా మొగ్గు చూపుతున్నట్టు తెలుస్తోంది. అయితే జిల్లా రాజకీయాలపై పూర్తి అవగాహన ఉన్న మాజీ ఎమ్మెల్యేలు మలిపెద్ది సుధీర్‌రెడ్డి, మైనంపల్లి హనుమంతరావు, మాజీ జెడ్పీ చైర్మెన్ శరత్‌చంద్రారెడ్డి వారిని పార్టీలో చేరకుండా అడ్డుపడుతున్నారనే ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో కాంగ్రెస్‌కు తలుపులు మూసుకుపోవడంతో కొందరు బీజేపీ, మరికొందరు టీడీపీ తలుపు తడుతున్నట్టు చర్చ నడుస్తోంది. కాంగ్రెస్ ఒకప్పటి మల్కాజిగిరి ఎంపీ రేవంత్‌రెడ్డి సీఎం కావడంతో అభినందనల పేరుతో ఆయనకు ఇప్పటికే కొందరు టచ్‌లోకి వెళ్లినట్టు సమాచారం. తమ నియోజకవర్గాలు, డివిజన్లు, మండలాల్లో పరిస్థితులను బేరీజు వేసుకుంటున్నారు.



**తెర వేసేందుకే ఎర్రవెల్లికి..?**

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మరికొందరు ముఖ్య నేతలు ఎక్కువ మంది పార్టీ మారేందుకు సిద్ధం కాగా, పూర్వ పరిస్థితులు వెంటాడుతున్న కారణంగా కొంతమందికి పార్టీ మార్పు ఇబ్బందిగా ఉంది. కాంగ్రెస్‌కు దారి లేక బీజేపీ, టీడీపీలోకి వెళ్లేందుకు సమాయత్తమైన కొందరు ఇటీవల శామీర్‌పేటలోని ఓ ఫాంహౌస్‌లో భేటీ అయినట్టు అప్పట్లో పుకార్లు షికారు చేశాయి. ఆ భేటీలో కీలక నిర్ణయం తీసుకుంటారని ఆశించినా, అక్కడి ప్రతికూల వాతావరణం నిర్ణయాన్ని దూరం చేసినట్టుగా తెలిసింది. దాంతో కొద్ది రోజులు వేచి చూడాలనే కొందరి సూచనకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కీలక నేతలు ప్రస్తుతానికి తలొగ్గినట్టు సమాచారం. ఈ క్రమంలోనే ఎర్రవెల్లిలో ఉన్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను జిల్లాలోని ఐదుగురు ఎమ్మెల్యేలు కలిశారు. పార్టీ మార్పుపై విస్తృత ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో కేసీఆర్‌తో భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది.

ముఖ్య కార్యక్రమాలకు దూరం

కాగా ఇటీవల జీహెచ్ఎంసీ మేయర్‌పై అవిశ్వాసం పెట్టడానికి మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు హాజరు కాకపోగా.. ఆ మరుసటి రోజు నియోజకవర్గాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబును కలవడం ఆశ్చర్యానికి గురి చేసింది. దాంతో ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు.. అయితే అటా..? ఇటా..? ఎటనేది..? తేల్చుకోలేపోతున్నారని ప్రచారం జరుగుతోంది.

**తెరపైకి టీడీపీ..**

ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం, తెలంగాణపై ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు దృష్టి సారించడంతో మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో మరోసారి టీడీపీ పార్టీ తెరపైకి వచ్చింది. మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి లాంటి వారికి కాంగ్రెస్, బీజేపీలోకి వెళ్లేందుకు డోర్లు మూసుకుపోవడంతో మాతృ పార్టీ టీడీపీ వైపు చూస్తున్నట్టు చర్చ నడుస్తోంది. పార్టీ జాతీయాధ్యక్షులు చంద్రబాబును సైతం కలిసేందుకు ప్రయత్నించగా.. అపాయింట్‌మెంట్ దొరకలేదు. దాంతో ఇటీవల చంద్రబాబు హైదరాబాద్‌కు వచ్చిన సమయంలో మల్లారెడ్డి కలిసి పార్టీలో జాయిన్ అవుతారని అంతా భావించినా జరగలేదు. మామ దారిలోనే అల్లుడు, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి సైతం వెళ్తారనే ప్రచారం జరుగుతోంది. ఎవరు ఏ పార్టీలో చేరుతారో తెలియాలంటే అసెంబ్లీ సమావేశాలు ముగిసే వరకు వేచి చూడాల్సిందే.

# కేరళలో నిఫా వైరస్

(మొదటి తరువాయి)



ఆఫ్ వైరాలజీ కూడా నిర్ధారించింది. 2018లో నిఫా వైరస్ కారణంగా మలప్పురం, కోజికోడ్ జిల్లాల్లో 17 మంది మరణించారు.

అయితే, ప్రస్తుతం నిఫా వైరస్ గురించి భయపడాల్సిన అవసరం లేదని మంత్రి వీణా జార్జ్ తెలిపారు. మృతి చెందిన బాలుడికి చెందిన ముగ్గురు బంధువులు కోజికోడ్ ఆసుపత్రిలో పర్యవేక్షణలో ఉన్నారని, అతనితో సన్నిహితంగా ఉన్న మరో నలుగురు మంజేరి ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రిలో పరిశీలనలో ఉన్నారని మంత్రి చెప్పారు. వీరిలో ఎవ్వరికీ కూడా నిఫా వైరస్ లక్షణాలు కనిపించడం లేదని చెప్పారు. ప్రజలు భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని, పరిస్థితి అదుపులోనే ఉందని తెలిపారు.

# నేడు, రేపు పలు జిల్లాలకు వర్ష సూచన

(మొదటి తరువాయి)

అసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడే సూచనలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఈ మేరకు ఆ జిల్లాలకు ఎల్లో హెచ్చరిక జారీ చేసింది. ఆ జిల్లాలో 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే సూచనలున్నాయని తెలిపింది.

# మణిపూర్‌లో రాక్షసత్వం

(మొదటి తరువాయి)

ఈ హత్యకు తామే బాధ్యులమని నిషేధ కెసిపి (ప్రోగ్రెసివ్) సంస్థ ప్రకటించింది. మాజీ ఉగ్రవాదైన సింగ్ భద్రతా సిబ్బంది కోసం గూఢాచర్యం చేస్తున్నాడని ఆరోపించింది. కాగా, మరోవైపు కెసిపి(త్రైబంగన్‌బా)కు చెందిన ఒక ఉగ్రవాదిని కక్చింగ్ జిల్లాలోని తేజ్‌పూర్ ముఖ లైకైలో అరెస్టు చేసినటుస్ణ పోలీసులు ఆదివారం తెలిపారు. 33 ఏండ్ల నింగ్థౌజం దోపిడీ కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు పోలీసులు చెప్పారు.

# మార్చి నాటికి బ్రాహ్మణవెల్లెంల ప్రాజెక్టు పూర్తి

(మొదటి తరువాయి)



సొరంగం పనుల పూర్తికి ముఖ్యమంత్రితో మాట్లాడి రూ.2,200 కోట్లు మంజూరు చేయించడమే కాకుండా, నిదుల విడుదలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా గ్రీన్‌ఛానల్‌లో నిధులు ఏర్పాటు చేశామని చెప్పారు. నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం గోపాలాయపల్లి శ్రీవారిజాల వేణుగోపాలస్వామి దేవాలయంలో ఆలయ చైర్మెన్ కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన 'శ్రీ సుదర్శన యాగ సహిత రుద్రయాగంలో మంత్రి పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వారిజాల శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయంలో రూ.2 కోట్లతో భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసేందుకు సీఎంతో మాట్లాడి త్వరలోనే వాటిని మంజూరు చేస్తామని వెల్లడించారు. చెర్వుగట్టులో కాటేజీల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని, అదేవిధంగా శ్రీ వారిజాల శ్రీ వేణుగోపాలస్వామి గుడిపైకి వచ్చే రహదారిని ఆర్అండ్‌బీ శాఖ ద్వారా రెన్యువల్ చేయిస్తానని తెలిపారు. 32 వేల కోట్ల రూపాయలు రైతులకు రుణ మాఫీ చేస్తున్నామన్నారు. హైదరాబాద్–విజయవాడ ఆరు లైన్ల జాతీయ రహదారికి కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీ అంగీకరించారని, వచ్చే నెలలో ఈ రహదారి పనులకు టెండర్లు పిలువనున్నట్టు తెలిపారు. జీఎంఆర్ సంస్థ టెండర్లు రద్దు చేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి టెంపుల్ చైర్మెన్ కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి, దేవాదాయశాఖ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ మహేంద్రకుమార్, తహసీల్దార్ వెంకటేశ్వర్‌రావు, డీఎస్పీ శివరాంరెడ్డి, మాజీ స్థానిక ప్రజా ప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# దేశ గతిని మార్చిన ఆషాఢ పౌర్ణమి దినం - ధమ్మ చక్ర ప్రవర్తన దినం





**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:** ఆషాడ పౌర్ణమి(గురు పౌర్ణమి శుభాకాంక్షలు ) కరీమాబాద్ అంబేద్కర్ భవన్ వద్ద మహనీయుల విగ్రహాల వద్ద ఆషాడ గురు పౌర్ణమి జయంతి ఉత్సవాలను అంబేద్కర్ యువజన సంఘము అధ్యక్షులు జక్కుల రాజు అధ్యక్షులు ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా బిఎస్ఐ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బొమ్మల అంబేద్కర్ పాల్గొని మహనీయులకు పూలు సమర్పించుకుని బుద్ధ వందనాలు గావించి ఆదివారం రోజు గురుపౌర్ణమి దినోత్సవం విశేషాన్ని వారు కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో భవన్ కమిటీ అధ్యక్షుడు నీలం మల్లేశం వార్డు పెద్దమనిషి కడారి కుమార్. యువజన సంఘం నాయకులు తరాల రవితేజ బొమ్మల రాంప్రసాద్ మగ్గిడి సుధాకర్ తరాల సారయ్య రామిళ్ళ కనకయ్య బొమ్మల సిద్ధార్థ బొమ్మల రాహుల్ లు వర్షం సైతం లెక్కచేయకుండా బుద్ధవందనం చేసి గురుపూర్ణిమ దినోత్సవాన్ని ఘనంగా జరిపినారు.సిద్ధార్థ గౌతముడు బోధి వృక్షము కింద జ్ఞానోదయం అయిన తర్వాత ఆషాడ పౌర్ణమి రోజున మొదటిసారిగా పంచవర్గీయ భిక్షులకు తన సందేశాన్ని వారణాసి దగ్గరలోని జింకల వనం లో ఇవ్వడం జరిగింది ( వినయ పీఠక,మహా వగ్గ-1, సయుత్తనికాయ 55-2-1).కేవలం ఐదుగురు బిక్షవులతో మొదలైన బౌద్ధ ధమ్మం ప్రపంచమంతా వ్యాపించడం గమనార్హం.ఐదుగురు బిక్షవులు కొండన్న, బద్దియా, మహానామా, వప్ప మరియు అస్సజీ, వీరు చరిత్ర పుస్తకాల్లో తమ స్థానాన్ని పదిలపరచుకున్నారు. వీరికి బుద్ధుడు ఆర్యసత్యాలను, పంచశీల సూత్రాలను, అష్టాంగ మార్గాలను,మరియు మధ్యమ మార్గాన్ని(మిడిల్ పాత్ )సవివరంగా తెలియజేయడం జరిగింది.ఈ భూమి మీద దుఃఖం ఉంది, దుఃఖనికి గల కారణం కోరికలు అని, వాటిని త్యజించినప్పుడే మనిషికి శాంతి లభిస్తుందని బుద్ధుడు ఉపదేశించాడు.మనిషి చనిపోయిన తరువాత జీవితం లేదు,ఈ జీవితం లోనే నైతికత తో కూడిన జీవన విధానం ఉండాలని, తనకు పునర్భవం లేదని పంచవర్గీయ బిక్షవులకు తేల్చి చెప్పటం జరిగింది. బిక్షవుల్లో ఒకరైన కొండన్న (కౌండిన్య ) వెంటనే "పుట్టేడి దంతా గిట్టేడిదే " అని పలకడం, ఆ మాట దేశమంతా నానుడి గా వ్యాపించిడం జరిగింది.దేవుడు కేంద్రం గా కాక కేవలం 'నైతిక జీవన విధానం " కేంద్రం గా, సాటి మనుషులపై ప్రేమతో మెలగడమే బౌద్ధ ధమ్మం అంటూ తన మొదటి సందేశాన్ని ఐదుగురు బిక్షవులకు క్రీస్తు పూర్వం 528 లో సరిగా ఆషాఢ పౌర్ణమి నాడు ఇచ్చారు. అందుకే మనదేశంలోని బౌద్ధులతో సహా ప్రపంచ బౌద్ధులు ఈ రోజున మొదటి ధమ్మ చక్ర ప్రవర్తన దినం గా జరుపుకుంటున్నారు.రెండవ ధమ్మ చక్ర ప్రవర్తన అశోకుని బౌద్ధ ధర్మ స్వీకరణ అయితే మూడవది డాక్టర్ అంబేద్కర్ నాగపూర్ వేదికగా అశోక విజయదశమి (దసరా)రోజున ధమ్మ దీక్ష తీసుకోవడం. ఇదంతా చరిత్ర పుస్తకాల్లో బహు భద్రం.

# నాలాలపై అక్రమ కట్టడాలు కట్టొద్దు

**-నూకల వేణుగోపాల్ రెడ్డి**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** మిర్యాలగూడ పట్టణంలో నాలాలపై అక్రమ కట్టడాల నిర్మాణం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షపు నీరు మరియు ఇతర వ్యర్థాలు సరిగా వెళ్లక, దిగువన ఉండే పేద ప్రజల ఇళ్లలోకి చేరిపోతున్నాయి. దీనివల్ల వారు తీవ్రమైన అనారోగ్యాలకు గురవడమే కాకుండా ఆర్థికంగా కూడా నష్టపోతున్నారు. ఈ అక్రమ కట్టడాల వల్ల నాలలపై నిర్మించిన కుటుంబాలు కూడా ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉంది. అందుకే, ఈ అక్రమ కట్టడాలను ఎవరూ ప్రోత్సహించకుండా, పట్టణంలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలి. రాజకీయాలకతీతంగా, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తీసుకున్న ఈ నిర్ణయాన్ని అందరూ స్వాగతించాలి.ముఖ్యంగా, ఈ వర్షాకాలంలో వర్షపు నీరు మరియు వ్యర్థాలు నిలువ ఉండటం వల్ల మలేరియా, డెంగు వంటి అనేక రకాల సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంది. అందుకే, ముందుగానే జాగ్రత్తగా అక్రమ కట్టడాలను తొలగిస్తున్న మున్సిపల్ అధికారులకు మరియు సిబ్బందికి అభినందనలు తెలియజేస్తున్నాము అని వేణుగోపాల్ రెడ్డి అన్నారు.

# నియోజకవర్గ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి


**-వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి,నర్సంపేట నియోజకవర్గ కన్వినర్ తక్కళ్లపెల్లి రవీందర్ రావు**



**తరంగాలు/నర్సంపేట :** నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా,చెరువులు నిండి వాగులు వంకలు పొరలే అవకాశం ఉన్న కారణంగా,నర్సంపేట నియోజకవర్గ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి అని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తక్కళ్లపెల్లి రవీందర్ రావు పలు సూచనలు చేశారు.వర్షానికి తడిసి ఉన్న కరెంటు పోల్స్ ను ముట్టుకోకూడదు, ప్రయాణించే రోడ్లపై వరదలు పోతుంటే వాటిని దాటడానికి ప్రయత్నించకూడదు,పశువుల కాపరులు వీలైనంతవరకు వర్షం తగ్గే వరకు పశువులను మేపడానికి వెళ్లకూడదు,మత్స్యకారులు ఎవరైనా ఉంటే చేపలు పట్టడానికి వెళ్లకూడదు,పాత శిధిలా వ్యవస్థలో ఉన్నా ఇళ్లను ఖాళీ చేయాలి అన్నారు. వర్షాల వల్ల ఇంకా ఏవైనా ఇబ్బందికర పరిస్తితులు ఏర్పడితే వెంటనే పోలీసు, రెవెన్యూ,ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్లకు సమాచారం అందించి తక్షణ సహాయం పొందగలరు అని తక్కళ్లపెల్లి రవీందర్ రావు తెలిపారు.

# ఎలక్ట్రికల్ వెహికల్స్ షోరూం ప్రారంభించిన

**-నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి**






**తరంగాలు ప్రతినిధి/పాలకుర్తి:** పట్టణాల నుండి పల్లెల వరకు పెట్రోల్,డీజిల్ వెహికల్స్ ను తలదన్నే రీతిలో అన్ని సౌకర్యాలతో ఎలక్ట్రికల్ వెహికల్స్ ముందుకు దూసుకుపోతున్నాయని పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రవీందర్ రెడ్డి అన్నారు.ఆదివారం పాలకుర్తి మండల కేంద్రంలోని విస్నూర్ రోడ్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన (ఏడిఎంఎస్) ఎలక్ట్రికల్ వెహికిల్స్ షోరూమ్ ను పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సి రెడ్డి ప్రారంబించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ,మండల అధ్యక్షులు గిరగని కుమారస్వామి, పార్టీ ముఖ్యనాయకులు,యూత్ నాయకులు,మహిళ నాయకులు, కార్యకర్తలు,తదితరులు, పాల్గొన్నారు.

# రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి చైర్మన్గా మువ్వా విజయబాబు

**-అభినందించిన డిసిసిబి చైర్మన్ కొత్వాల**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసినటువంటి మొవ్వ విజయబాబుకు కాంగ్రెస్ పార్టీ అదృష్టం కల్పించింది.రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ గా పదవి వరించింది. మువ్వ విజయ్ బాబు చైర్మన్ పదవి ప్రమాణం స్వీకారం చేసిన అనంతరం డిసిసిబి చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అభినందించారు.తెలంగాణా రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ (ఐ బి) చైర్మన్ గా నూతనంగా నియమితులైన మువ్వా విజయబాబు ను ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లాల డి సి ఎం ఏస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అభినందించారు.హైదరాబాద్ బంజారా హిల్స్ లోని ఇరిగేషన్ కార్యాలయంలో చైర్మన్ గా ప్రమాణం స్వీకరణ చేసిన అనంతరం మువ్వా ను కొత్వాల తోపాటు కొత్తగూడెం నియోజకవర్గానికి చెందిన పలువురు శాలువా, బొకేలతో సన్మానించి, అభినందించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జాలే జానకిరెడ్డి, జెడ్ పి టి సి బరిపటి వాసుదేవరావు, మాజీ జెడ్ పి టి సి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు తుమ్మల శివారెడ్డి, వై.వెంకటేశ్వర్లు, బాలినేని నాగేశ్వరరావు, చింతా నాగరాజు, సందుపట్ల శ్రీనివాసరెడ్డి, భావ్ సింగ్, బాదర్ల జోషి, ధర్మసోత్ ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు






**-సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి:** గురు పౌర్ణమి సందర్భంగా మిర్యాలగూడలోని హనుమాన్ పేట సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురు పౌర్ణమి యొక్క మహత్తు గురించి, గురువు యొక్క ప్రాముఖ్యతను గురించి వివరించారు. గురువు మార్గదర్శకుడు, జ్ఞానానికి మార్గం చూపే వాడు అని చెప్పారు. ఈ ప్రత్యేక పూజల్లో భాగంగా, లక్ష్మారెడ్డి సాయిబాబా విగ్రహానికి అభిషేకం చేసి, హారతి సమర్పించారు. పూజలో పాల్గొన్న అనేక మంది భక్తులతో కలిసి ఆయన పూజారుల ఆశీస్సులు స్వీకరించారు. సాయిబాబా మందిరం వద్ద ప్రత్యేక అలంకారాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించి, భక్తులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించారు. గురువు పట్ల అభిమానంతో, ఆయన ఆశీస్సులు పొందడానికి పెద్ద సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. గురు పౌర్ణమి వేడుకలు భక్తి భావనతో, ఆధ్యాత్మికతతో నిండుగా సాగాయి. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి భక్తుల అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా ఎమ్మెల్యే నాయిని జన్మదిన వేడుకలు

**-కేక్ కటింగ్ చేసి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్**



**తరంగాలు ప్రతినిధి/కాజీపేట:**
బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పాలిట పెన్నిధి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో కాజీపేట చౌరస్తాలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులునాయిని రాజేందర్ రెడ్డికి కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్,63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీరాజాలి,మాజీ కార్పొరేటర్ రావుల సదానందం,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి అంకుష్,జయకర్,దొంగల కుమార్, రజియా,ఇప్ప శ్రీకాంత్,విజయ్, అరవింద్,శివరాం,బొండ్యాల్, కర్ణాకర్,రమేష్,సిద్దు,రాజేష్,శీను, రవి,మహిళ నాయకురాలు, డివిజన్ అధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు,కాజీపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ముఖ్యనాయకులు,కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# టీజేయూ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఉచిత ఐ క్యాంపు





**-కంటి పరీక్షలు నిర్వహించిన సుమంత్ ఆస్పత్రి కంటి వైద్యులు**
**-మందులు , కంటి అద్దాలు పంపిణీ చేసిన డాక్టర్లు**
**-వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపిన టీజేయూ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ షానూర్ బాబా**

**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
ప్రభుత్వానికి ప్రజలకు మధ్యన వారధిగా సేవలందిస్తున్న మీడియా జర్నలిస్టులకు వృత్తిపరమైన పనిలో కంటి సమస్య తలెత్తుతున్న సందర్భంగా పని ఒత్తిడిలో వైద్య పరీక్షలు చేయించుకోలేని జర్నలిస్టుల కోసం తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు మమ్మద్ షానూర్ బాబా ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని ప్రముఖ కంటి వైద్యశాల సుమంత్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో జర్నలిస్టులకు ఆదివారం కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలు , మందులు అందజేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని వివిధ మండలాల నుండి టీ జే యూ జర్నలిస్టులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీ జే యూ జిల్లా అధ్యక్షుడు షానూర్ బాబా మాట్లాడుతూ జర్నలిస్టులతో పాటు ప్రతి ఒక్కరు కంటి వ్యాధుల పట్ల నిర్లక్ష్యము చేయరాదని సంబంధిత వైద్యులను సంప్రదించి తగు సూచనలను అనుసరించి వైద్యం చేయించుకుని కంటి అద్దాలను ఉపయోగించుకోవాలని సూచించారు. అదేవిధంగా కుటుంబ పరమైన పనులు వృత్తిపరమైన పనులలో దుమ్ము , ధూళి , ఎండ వాన చలి కాలా లను లెక్కచేయకుండా అనునిత్యం ప్రజల్లో తిరుగుతున్న జర్నలిస్టులకు వార్తల సేకరణలో కంప్యూటర్ , మొబైల్ వాడడం నిత్యము బైక్ పై తిరగడం జరుగుతుందని దీంతో కంటి వ్యాధులు సోకే అవకాశాలు ఉన్నాయని కాబట్టి కంటి విషయంలో ఎప్పుడూ అజాగ్రత్తగా ఉండొద్దు అని జర్నలిస్టులను కోరారు .జర్నలిస్టులకు ఉచిత కంటి వైద్యం అందించిన కంటి ఆస్పత్రి డాక్టర్లకు , యజమాన్యానికి , సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్లకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీ జే యూ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, జిల్లా మహిళా అధ్యక్షురాలు దేవరకొండ లావణ్య, మహిళా కార్యదర్శి కంది చంద్రకళ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దూడల అంబిక,జిల్లా కార్యదర్శి గుర్రాల నాగరాజు,జిల్లా ఉపాధ్యక్షులు షేక్ రషీద్,గుర్రం మల్లేష్, సుధ గాని నవీన్ గౌడ్, జిల్లా కోశాధికారి సిరిల్ , జిల్లా సహా కార్యదర్శి నోముల రవీందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు దేవి రెడ్డి సత్తిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టికొ ప్పుల శ్రీనివాస్,గడ్డం సత్యనారాయణ,ఆత్మకూరు(ఎం) మండల అధ్యక్షుడు గడ్డం నాగరాజు,గుండాల మండల అధ్యక్షుడు సూరారపు నరేష్, ఆలేరు మండల అధ్యక్షుడు చింతకింది వెంకటేశ్వర్లు, మోటకొండూరు మండల అధ్యక్షుడు గట్టికొప్పుల శ్రీనివాస్, రాజపేట మండల అధ్యక్షులు భూపతి శ్రీనివాస్ , టీ జే యూ జర్నలిస్ట్ సభ్యులు మోహన్, సునీల్ ,దశరథ ,సోమనర్సయ్య, సతీష్,శ్రీకాంత్ , అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భూమిపై పెట్టుబడి భవిష్యత్ తరాలకు భరోసా







**- మైపిల్ హోమ్స్ వెంచర్ అధినేత యెల్లంల సంజీవ రెడ్డి**
**-అంగరంగ వైభవంగా ఎస్వీ కనక మైపిల్ హోమ్స్ వెంచర్స్ ప్రారంభం**

**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
భవిష్యత్ లో ఆర్థికంగా ఎదగాలనుకునే వారికి మా ఎస్వీ కనక మైపిల్ హోమ్స్ వెంచర్ లో ప్లాట్స్ పై పెట్టుబడి ఒక సువర్ణ అవకాశం అని ఎస్వీ కనక మైపిల్ హోమ్స్ వెంచర్ అధినేత యెల్లంల సంజీవ రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని మల్లాపురం గ్రామ శివారులో ఎస్వీ కనక వారి మైపిల్ హోమ్స్ వెంచర్ నీ ఆదివారం అంగరంగా వైభవంగా ప్రారంభించారు. మొదటగా వెంచర్స్ అధినేత యెల్లంల సంజీవ రెడ్డి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమం మొదలుపెట్టారు. అనంతరం కార్యక్రమానికి వచ్చిన పలు వెంచర్స్ అధినేతలు, రాజకీయా నాయకులను,ప్రజా ప్రతినిధులను స్టేజి మీదికి ఆహ్వానించి వెంచర్ యొక్క ప్రత్యేకతల గురించి అలాగే మైపిల్ హోమ్స్ లోనే పెట్టుబడి ఎందుకు పెట్టాలి అనే అంశాలపై మార్కెట్ సిబ్బందికి, కస్టమర్లకు వివరించారు. అనంతరం మార్కెటింగ్ సిబ్బంది . కస్టమర్లు వెంచర్ నీ పరిశీలించి అందులో సౌకర్యాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అన్ని సౌకర్యాలతో వెంచర్ ప్రారంభించడంతో పెట్టుబడి పెట్టే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉంటుందని వారు తెలిపారు. మీరు ఇప్పుడూ పెట్టబోయే చిన్న పెట్టుబడి రేపు మిమ్మల్ని లక్షాదీకారిని చేస్తుందని , భూమిపై పెట్టిన పెట్టుబడి ఎప్పుడూ లాభాన్నే ఇస్తుందని అన్నారు. యాదాద్రికి అతి సమీపంలో ఉండడం మా వెంచర్ ప్రత్యేకత అని అన్నారు. ఇక్కడి నుండి రైల్వే స్టేషన్ కేవలం 10 నిమిషాల ప్రయాణం, భువనగిరి బస్టాప్ 20 నిమిషాల ప్రయాణం అన్నారు, వైటిడిఏ, రేరా అనుమతులతో పేద మధ్యతరగతి వారికి అందుబాటులో ఉండే ధరలతో వెంచర్ ప్రారంభించాం అని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులను సంజీవ రెడ్డి పులా బొకెలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంపద ప్రాజెక్టు ఎండీ సునీల్ కుమార్,నరేందర్ కుమార్,రాము, రమేష్,ఉదయ్, స్థానిక రాజకీయ నాయకులు,ప్రజా ప్రతినిధులు, మార్కెటింగ్ సిబ్బంది, కస్టమర్లు తదితరులు పాల్గొన్నారు.

## కంటి పరీక్షలు చేయించుకున్న టీజేయూ మండల అధ్యక్షుడు గడ్డం నాగరాజు



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఆత్మకూరు మండల కమిటీ సభ్యులు టీ జే యూ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ బాబా ఆధ్వర్యంలో సుమంత్ కంటి ఆసుపత్రి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరంలో ఆత్మకూరు(ఎం) మండల టీ జే యూ సభ్యులు కంటి పరీక్షలు చేయించుకున్నారు .ఈ సందర్భంగా టీ జే యూ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు మాట్లాడుతూ కంటి వైద్య నిపుణులు కండ్లను పరీక్షించి మందులు , అద్దాలు ఇచ్చారని తెలిపారు . ఇంత మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన టీ జే యూ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ బాబాకి , సుమంత్ కంటి హాస్పిటల్ యాజమాన్యానికి ఆత్మకూరు మండల కమిటీ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు . ఈ కార్యక్రమంలో టీ జే యూ మండల గౌరవ అధ్యక్షులు నోముల రవీందర్ రెడ్డి , టీ జే యూ మండల ఉపాధ్యక్షులు షేక్ అజీజ్ , టీ జే యూ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మల్లేష్ , టీ జే యూ మండల అధికార ప్రతినిధి పొన్నగాని సతీష్ గౌడ్ , టీ జే యూ మండల మహిళా కార్యవర్గ సభ్యురాలు దంతూరి సుమలత గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## తాజా మాజీ జెడ్పిటీసి నరేందర్ గుప్తాకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎలిమినేటి జంగారెడ్డి



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన తాజా మాజీ జెడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్తా జన్మదినం సందర్భంగా హైదరాబాద్ లోని వారి నివాసంలో వారిని శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మోటకొండూర్ మండల ఉప సర్పంచ్ల ఫోరం మాజి అధ్యక్షులు ఎలిమినేటి జంగారెడ్డి. అనంతరం వారు మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం జిల్లా సమావేశాన్ని జయప్రదం చేయండి

**-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు**

**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
జూలై 30 వ తేదీన వలిగొండ మండల కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో జరుగు సిపిఎం జిల్లా విస్తృత సమావేశాన్ని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు,జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్యులు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని, సిపిఎం కార్యాలయంలో బుగ్గ చంద్రమౌళి అధ్యక్షతన నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు,జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్యులు మాట్లాడుతూ ఈనెల 30 వ తేదీన సిపిఎం జిల్లా విస్తృత సమావేశాన్ని వలిగొండ లో నిర్వహించడం




జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు తమ్మినేనివీరభద్రం,మాజీ శాసనమండలి సభ్యులు సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు లు హాజరవుతున్నారని జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన 300 మంది ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. అదేవిధంగా స్థానిక సమస్యలపై సిపిఎం పోరుబాట జూలై ఒకటవ తేదీ నుండి 15 వ తేదీ వరకు నిర్వహించామని స్థానికంగా వచ్చిన సమస్యలపై జూలై 23,24 తేదీల్లో గ్రామ పంచాయతీల వద్ద ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని,ఈనెల 27 వ తేదీన మండల వ్యాప్త సమస్యలపై తహసిల్దార్,కార్యాలయం ముట్టడి నిర్వహించాలని పిలుపునిచ్చారు. సిపిఎం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాల్లో ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలనికోరారు. ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు స్థానిక జిల్లా ప్రజా ప్రతినిధులు బునాదిగాని కాల్వకు నీరు వచ్చే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మండల కార్యదర్శివర్గ సభ్యులు పీజీ రెడ్డి మండల కమిటీ సభ్యులు కర్ణకంటి యాదయ్య,బుగ్గ చంద్రమౌళి,దుబ్బ లింగం,కవిడే సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

**-ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో చేరికలు**

**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెపహాడ్ గ్రామంలో ఆదివారం రోజు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పోకలి రామచంద్రు, ఆకుల అంజయ్య, కోల సత్తయ్య, ఇందురి లింగయ్య, ఇందూరి పరమేష్, కప్పు బీరయ్య, కొత్తపెల్లి వెంకటేష్, గజ్జెల్లి పెద్ద కిష్టయ్య, మరియు బిఆర్ఎస్ యువజన నాయకులు సుంకరి ప్రవీణ్, బెల్లంకొండ రాము హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్ లో ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్



పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు(ఎం) మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, తాజా మాజీ సర్పంచ్ సుబ్బూరు వెంకటేశ్వర్లు, ఆత్మకూరు(ఎం) మండలం కోఆప్షన్ సభ్యులు ఎండి యూసుఫ్, మండల బీసీ సెల్ అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య గౌడ్, గ్రామ పాల సంఘం చైర్మన్ పోకల బిక్షపతి, గ్రామ మాజీ సర్పంచ్ పోరడ్ల లింగయ్య, సుగురి హరిబాబు,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు జీడి ఏలేందర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి ఎలేందర్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముద్దసాని వంశీధర్, పందుల సుధాకర్, గుండ్ల బిక్షపతి, కొత్తపెల్లి కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# సాయి బాబా మందిరంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు





**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో గురు పౌర్ణమిని పురస్కరించుకుని శ్రీ సాయి బాబా మందిరంలో నిర్వహించిన ప్రత్యేక పూజలలో పాల్గొని పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్న భక్తులు.వేకువ జామున సాయిబాబాను పంచామృతాలతో అభిషేకాలు, అలంకరణ చేసి ప్రత్యేక పూజలు చేసిన స్థానిక పూజారి చంద్ర శేఖర్ శాస్త్రి . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో గురువుకు ప్రముఖ స్థానం ఉంది. గురువుకు సమాజంలో అత్యుత్తమ స్థానం ఇవ్వడం సంప్రదాయంలో భాగంగా వస్తోంది. గురువును బ్రహ్మ, విష్ణు, మహేశ్వరునిగా పూజించడమనేది ఆనవాయితీగా వస్తోంది. అజ్ఞానం అనే అంధకారాన్ని పోగొట్టి విజ్ఞాన జ్యోతులు వెలిగించే వ్యక్తే గురువు అని ఆషాఢమాసంలో వచ్చే పౌర్ణమిని గురుపౌర్ణమిగా నిర్వహించడం మన దేశంలో ఆచారం. వేదాలు రచించిన వ్యాసుడు జన్మించిన రోజుగా భావిస్తారు అని భక్తులకు ప్రబోధించారు. అనంతరం దర్శించుకున్న భక్తులకు తీగల నరేందర్ రెడ్డి అనూష దంపతులు అన్నప్రసాద వితరణ నిర్వహించారు.

# అసెంబ్లీలో ప్రకటన చేయాలి

**-తెలంగాణ ఉద్యమకారుల ఫోరం**



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం** రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలపై జూలై 23 నుండి జరగబోయే అసెంబ్లీ సమావేశాలలో ప్రకటన చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం,రాష్ట్ర కమిటీ అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని వలిగొండ మండల కేంద్రంలో ఆదివారం ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వలిగొండ మండల అధ్యక్షులు మారగోని శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఉద్యమకారుల సమస్యలపై ఇచ్చిన హామీలపై అసెంబ్లీలో ప్రకటన చేయాలని విజ్ఞప్తి చేస్తూ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే చాందు మహిళా అధ్యక్షురాలు గంధ మల్ల.మల్ల మ్మ,ఐటి పాముల పుష్ప,జిల్లా నాయకులు మల్లం వెంకటేశం మంటి రమేష్,ఎక్కల దేవి శ్రీనివాస్,బందారపు రాములు,శ్రీనివాసచారి,మంటి లింగయ్య మంటి శంకర్,ఈతప మల్లేశం,తదితరులు పాల్గొన్నారు.

# పలువురిని పరామర్శించిన తాజా మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్





**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని జామ చెట్లబావి కాలనీకి చెందిన బిఆర్ఎస్ నాయకులు పసుల పక్కీర్ ఇటివల మరణించారు వారి కుటుంబ సభ్యులకు5000/-ఆర్థిక సహాయం చేసిన అనంతరం బట్టు బుచ్చమ్మ ఇటీవల మృతిచెందింది ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు5000/-ల ఆర్థిక సహాయం అందించి ఇటివల ప్రమాదానికి గురైన బిఆర్ఎస్ యువజన విభాగం నాయకులు రుద్రపల్లి గణేష్ విషయం తెలుసుకుని వారి నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకుని 10000/-ల ఆర్థిక సహాయం చేశారు. అనంతరం మోత్కూర్ పట్టణంలోని ప్రముఖ రచయిత గాయకుడు దోంతోజు అభినయ శ్రీనివాస్ తండ్రి దోంతోజు బ్రహ్మచారి ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో తుంగతుర్తి తాజా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ పాల్గొన్నారు.

# మర్యాదపూర్వకంగా ఎన్నారై లను కలిసిన పైళ్ళరాజవర్ధన్ రెడ్డి



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సుంకుశాల గ్రామానికి చెందిన తెరాస రాష్ట్ర నాయకులు పైళ్ళ రాజ్యావర్ధన్ రెడ్డి తన అమెరికా పర్యటనలో భాగంగా సుంకిశాల గ్రామానికి చెందిన ఎన్ ఆర్ ఐ పైళ్ళ వెంకట్ రెడ్డి మరియు మరికొందరు తెలంగాణ ఎన్ ఆర్ ఐ మిత్రులను మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. తనను శాలువాతో ఘనంగాసత్కారించడం జరిగింది.గ్రామ అభివృద్ధి కోసం తమ వంతు సహాయాన్ని అందించాలని కోరారు.

# సామాజిక మాధ్యమం ద్వారా సమాచారం తెలుసుకొని నిరుపేద కుటుంబాన్ని ఆదుకున్న తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు, సినీమాటోగ్రాఫీ శాఖమాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి


**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** భువనగిరి పట్టణ 23వ ఇందిరానగర్ కు చెందిన దినసరి కూలీ పెయింటర్ గతవారం జెర్రిపోతుల మల్లేష్ రోడ్డు ప్రమాదంలో మరణించడంతో వారిద్దరి పిల్లలు అనాథలుగా మారడంతో ఇట్టి సమాచారాన్ని 23వ వార్డు కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ద్వారా ఆరాతీసి వెంటనే స్పందించి ఆదివారం రోజు కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా వారి కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ మాట్లాడుతూ దినసరి కూలీ పనులు చేసుకుంటూ ఇద్దరు పిల్లలతో కుటుంబాన్ని పోషిస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన జెర్రిపోతుల మల్లేష్ మరణ వార్త వారి కుటుంబ పరిస్థితి



తెలుసుకున్న ప్రియతమ నేత పేద ప్రజల పెన్నిధి రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి సామాజిక మాధ్యమం ద్వారా తెలుసుకొని మానవతా దృక్పథంతో తన కొడుకు పేరు మీద రాష్ట్రవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న క్రమంలో భాగంగా భువనగిరి పట్టణంలోని ఇందిరానగర్ కు చెందిన జెర్రిపోతుల మల్లేష్ కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థిక సాయం చేసి తన ఉదార స్వభావాన్ని మరోసారి చాటుకున్న జననేత కోమటిరెడ్డి వెంకటరెడ్డిని వారికి భువనగిరి పట్టణ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని మల్లేష్ కుటుంబానికి స్థానిక కౌన్సిలర్ రేణుక ప్రదీప్ సూచనలతో సలహాలతో భవిష్యత్తులో స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డితో మాట్లాడి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో 23వ వార్డు కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్ బుషపాక బిక్షపతి తోట మహేందర్ మాటూరు ఆంజనేయులు బట్టు మహేందర్ బందెల బిక్షపతి గుడ్డెంకి ప్రమోద్ ప్రసన్న బర్రె క్రాంతి ప్రభాకర్ సాయి సురేష్ రాము స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన మాసంపల్లి పరుశురాం కుటుంబ సభ్యులకు50 వేల ఆర్థిక సహాయం

**-ఆరూరు జడ్పీహెచ్ఎస్ 2003-2004 బ్యాచ్ క్లాస్ మేట్స్**



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం మునగాల తుర్కపల్లి గ్రామానికి చెందిన మాసంపల్లి పరుశురాం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించినారు. తన తోటి స్నేహితులు ఆరూరు ప్రాథమిక ఉన్నత పాఠశాల 2003 2004 బ్యాచ్ క్లాస్ మేట్స్ అందరూ కలిసి పరామర్శించి 50 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసినారు. వారి కుటుంబానికి ఏ ఆపద వచ్చిన అండగా ఉంటామని తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో ఆవుల సత్యనారాయణ, మర్రి నాగరాజు, పిసాటి మైసూరా రెడ్డి, బోళ్ల ఐలయ్య, మాసంపల్లి తిరుమలేష్, ఎలిమినేటి రామ్, రెబ్బర్స్ నరేష్, సొప్పరి నవీన్, ఆకుల మహేష్, తుమ్మల శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీపై ప్రభుత్వ విప్ ఐలయ్యకు సవాల్ విసిరిన గొంగిడి



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు తాజా మాజీ ఎమ్మెల్యే మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి రైతు రుణమాఫీ కేవలం 43 శాతం రైతులకు మాత్రమే రుణమాఫీ అయిందని అర్హులైన రైతులందరికీ కాలేదని అన్నారు. భువనగిరిలో నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆలేరు నియోజకవర్గంలో ఎంతమందికి రుణమాఫీ జరిగిందనే విషయంపై చర్చకు సిద్ధమా అని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు సవాలు విసిరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# గురు పౌర్ణమి సందర్భంగా పూజలు నిర్వహించిన డాక్టర్ రాజయ్య



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని సాయిబాబా దేవాలయంలో గురు పౌర్ణమి సందర్భంగా సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల ప్రధాన కార్యదర్శి అంబటి రాజయ్య వారి కుటుంబ సభ్యులతో కలిసి సాయిబాబా ఆశీస్సులు తీసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా అంబటి రాజయ్య మాట్లాడుతూ మండల ప్రజలకు , సుశ్రుత గ్రామీణ వైద్య సోదరులకు గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు . సాయిబాబా ఆశీర్వాదంతో అందరూ బాగుండాలని అన్నారు .

# రైతు రుణమాఫీ సందర్భంగా మొక్కు తీర్చుకున్న కంచ శ్రీనివాస్



తరంగాలు: వరంగల్ టౌన్/
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా రైతుల 2లక్ష రుణమాఫీ మొదటి విడతగా 1లక్ష లోపు రుణమాఫీ చేస్తూ మాట నిలబెట్టుకున్న సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ సిఎం రేవంత్ రెడ్డి మరియు వర్ధన్నపేట శాసనభ్యులు కె ఆర్ నాగరాజు కి అమ్మవారి ఆశులు ఏళ్ల వెళ్ళ ఉండాలి అని మేడారం సమ్మక్క సారలమ్మ తల్లులకు మొకుల్లు సమర్పించిన 14వ డివిజన్ మణికంఠ కాలనీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంచ శ్రీనివాస్ మరియు మణికంఠ కాలినీ వాసులు....

# శివ భౌతిక దేహానికి ఎమ్మెల్యే నాగరాజు నివాళి





తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట:
వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని 7వ డివిజన్ కోనపురం కు చెందిన మేడ శివ (18) హైదరాబాదులో రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.విషయం తెలుసుకొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు శివ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.వారి వెంట మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మన్నె బాబురావు, మహమ్మద్ చోటే, మాజీ జెడ్పిటిసి కమ్మగొని ప్రభాకర్ గౌడ్ ,జిల్లా కాంగ్రెస్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్ ,పట్టణ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు చీటూరి రాజు, వెలికట్టే ముత్తయ్య, నిఖిల్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు పరామర్శ



తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:
వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామానికి చెందిన జక్కి ముత్తమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది.ఆదివారం ఆమె దశదిన కార్యక్రమంలో వర్ధన్నపేట శాసనసభ్యులు ,విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుమారులు జక్కి వెంకటయ్య, చంద్రయ్య, గోపాల్, శ్రీనివాస్ లను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఎమ్మెల్యే వెంట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు తాటికాయల దిలీప్, మాజీ జెడ్పిటిసి కమ్మగొని ప్రభాకర్ గౌడ్, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, మన్నె బాబురావు, సతీష్, మారేన్ని వెంకటేశ్వరరావు, పోలపల్లి బుచ్చిరెడ్డి, కందుకూరు పూర్ణచందర్, గ్రామ పార్టీ నాయకులు మల్యాల దేవేందర్, సంపత్ రెడ్డి, బిరు యాకయ్య, బిర్రు బాబు బిర్రు భాస్కర్, సోమల కుమార్, బిర్రు లక్ష్మణ్, మరి పట్ల ప్రశాంత్, బిర్రు సురేష్, బిర్రు రామచందర్, మండల గ్రామస్థాయి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వరదల వల్ల నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వ సహాయం అందాలి







**-వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**


తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి /
ఆదివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ మరియు ఐటిడిఏ పిఓ రాహుల్ తో కలిసి అశ్వరావుపేట మండలం పెదవాగు ప్రాజెక్టు గండి ప్రదేశాన్ని పరిశీలించారు. అనంతరం గుమ్మడవెల్లి గ్రామంలో వరదల వల్ల దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించి, అక్కడ ప్రజలతో మాట్లాడి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని తెలియజేశారు. మండలంలో వరద తాకిడి వల్ల నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున సహాయక చర్యలుచేపట్టాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు.అనంతరం దమ్మపేట మండలం కొత్తూరు గ్రామం లో గల గిరిజన మహిళా డిగ్రీ కళాశాల లో ఇరిగేషన్, రెవెన్యూ,పంచాయతీ, విద్యుత్, వైద్యం, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, ఐటీడీఏ మరియు పోలీస్ అధికారుల తో వరద వల్ల జరిగిన పంట నష్టం మరియు తర్వాత తీసుకో వలసినచర్యల పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ముందు గా నీటి పారుదల శాఖ అధికారులను గండి పడటానికి గల కారణాలను వారు తీసుకున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. ఇరిగేషన్ ఈ ఈ ని ప్రాజెక్టుని ఎప్పుడూ తనిఖీ చేశారు అని ప్రశ్నించగా జూన్ నెలలో చేశామని సమాధానం ఇచ్చారు. జులైలో ఎందుకు నిర్వహించలేదని ఆగ్రహించారు. వరదను ముందుగా అంచనా వేసి గేట్లను తెరిచి ఉంటే నష్టం వాటిల్లేదు కాదని తెలిపారు.ప్రాజెక్టు గండి పడటానికి గల కారణాలనుసమగ్ర విచారణ చేపట్టి నివేదిక సమర్పించాలని కలెక్టర్ ను కోరారు. రెవెన్యూ అధికారులను వరదలు అనంతరం తీసుకున్న చర్యలు పై వివరణ అడగగా ఆర్డిఓ కొత్తగూడెం మాట్లాడుతూ వరద గురి అయిన గుమ్మడవల్లి, కొత్తూరు, ఆనంతారం గ్రామాలలోని 70 కుటుంబాలకు చెందిన 250 మందికి పునరావాసం కల్పించామని తెలిపారు. కుటుంబానికి పది కేజీల బియ్యం, కందిపప్పు మంచి నూనె ప్యాకెట్, కూరగాయలు ఈరోజు సాయంత్రం లోపల అందజేయాలని మంత్రి ఆదేశించారు.జిల్లా పంచాయతీ అధికారితో మండలంలోని అన్ని గ్రామాలలో నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని, బ్లీచింగ్, ఫాగింగ్ మరియు శానిటేషన్, సురక్షిత మంచినీరు అందించాలని. వరదల అనంతరం అంటూ వ్యాధులు ప్రబలకుండా పరిశుభ్రత పాటించాలని మంత్రి ఆదేశించారు. విద్యుత్ శాఖ వారితో మాట్లాడుతూ అన్ని గ్రామాలలో విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ సరఫరా పునరుద్ధించాలని ఆదేశించారు.వైద్యశాఖ అధికారులతో మాట్లాడుతూ వరదల అనంతరం గ్రామాలలో ప్రజలు విష జ్వరాల బారిన పడతారని, ప్రతి గ్రామంలో ఏఎన్ఎంలు, అంగన్వాడి ఆశాలతో ఇంటింటికి సర్వే చేయించి ప్రజల ఆరోగ్యాలు తెలుసుకోవాలని ప్రజల ఆరోగ్యం బాధ్యత ప్రభుత్వ వైద్యుల దేనని, అదనంగా సిబ్బంది,వాహనం అవసరమైతే జిల్లా కలెక్టర్ గారికి ప్రతిపాదన పంపాలని ప్రజల ఆరోగ్యం పట్ల ఎటువంటిది నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించారు. వైద్య మరియు పంచాయతీ శాఖ సమన్వయంతో అంటువ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.పంచాయతీరాజ్ మరియు. రోడ్లు భవనాల ఇంజనీర్లతో మాట్లాడుతూ వరద వల్ల తెగిపోయిన రోడ్లు, ఓవర్ బ్రిడ్జిలు వద్ద జరిగిన డ్యామేజీ కి ముందుగా గ్రావెల్ పోసి ప్రజారావాణా కి ఇబ్బంది కలగకుండ చూడాలన్నారు. వర్షాలు తగ్గాక శాశ్వత ప్రాతిపదికన రోడ్డు రిపేరు చేయొచ్చు అన్నారు.జిల్లాలోని అన్ని పాఠశాలలో శిథిలావస్థ లో వున్న భవనాలు గుర్తించి వెంటనే అట్టి భవనాలను కూల్చివేయాలన్నారు. ప్రత్యామ్నాయంగా వాటి స్థానంలో తాత్కాలికంగా షెడ్లు లేదా వేరే భవనంలోనికి పాఠశాలలు మార్చాలని విద్యార్థులకు రక్షణ కల్పించాలన్నారు.వ్యవసాయ మరియు ఉద్యానవన శాఖ అధికారులతో మంత్రి మాట్లాడుతూ వరద వల్ల అశ్వరావుపేట మండలంలోని వరి పొలాలు ఎంత మేరకు నష్టపోయాయో సర్వే సిద్ధం చేయాలన్నారు, పత్తి పొలాలకు, ఆయిల్ ఫామ్ తోటలలో ఎంతవరకు ఎంత మేరకు ఇసుక మేటలు పేరుకు పోయాయో తనిఖీ చేయాలన్నారు. నష్టపోయిన రైతులు తదుపరి ఏ పంట వేయాలి అనుకున్నారో తెలుసుకుని వారికి తగిన విత్తనాలు అందజేయాలన్నారు.నష్టపోయిన రైతులు అందరికీ సహాయం చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, పూర్తి నివేదిక సిద్ధం చేసి జిల్లా కలెక్టర్ కి సమర్పిస్తే అట్టి నివేదికలను ప్రభుత్వానికి పంపి రైతులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామన్నారు. వరదల వల్ల నష్టపోయిన ప్రతి రైతు కి ప్రభుత్వ సహాయం అందించాలని అధికారులను ఆదేశించారు.అశ్వారావు పేట పోలీసు సిబ్బందితో మాట్లాడుతూ వారందరూ ప్రతి గ్రామానికి వెళ్లి గ్రామంలో ఉన్న సమస్యలు తెలుసుకుని జిల్లా కలెక్టర్, మరియు ఎస్పీ గారికి తెలియజేయాలని,విధి నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని, వర్షాకాలం పూర్తి అయ్యేవరకు జిల్లా యంత్రాంగం అందరూ తమ తమ కార్య స్థానంలో ఉండి చిత్తశుద్ధితో పని చేయాలని ఆదేశించారు. అనంతరం పాత్రికేయుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ పెదవాగు ఘటన చాలా బాధాకరమని దీనివల్ల చాలా ఆస్తి నష్టం తో పాటు గ్రామాల్లో పేదలు చాలా ఇబ్బందికర పరిస్థితులను తెలిపారు. అదృష్టవశాత్తు జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యల వల్ల ఏ ఒక్క ప్రాణ హాని జరగకుండా చూడగలిగామని,ఈ సందర్భంగా ప్రభుత్వం తరఫున జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. వరద ప్రభావంతో ఇబ్బందులు పడుతున్న రైతులు అందరిని ప్రభుత్వం అన్ని విధాలుగామంత్రి తెలిపారు. కొత్తూరు గ్రామంలో విద్యుత్ ఘాతుకంతో మృతి చెందిన వేణు మురళి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి తెలిపారు. పెద్దవాగు ఉమ్మడి రాష్ట్రానికి చెందినది కాబట్టి రెండు రాష్ట్రాలు నిధులు ఇవ్వాలని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో మాట్లాడి రాబోయే సీజన్లో ఇప్పుడు ఉన్న వరద కు తగ్గట్టుగా పటిష్టమైన డిజైన్ తో శాశ్వత ప్రతిపాదిక పైన ప్రాజెక్టు నిర్మాణం చేపడతామని మూడు గేట్లు అదనంగా ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు. వరదల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సెలవులపై వెళ్లరాదని, అధికారులందరూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ సి ఈ ఏ.శ్రీనివాసరెడ్డి రెడ్డి, ఎస్సీ ఎస్ శ్రీనివాస రెడ్డి,కొత్తగూడెం ఆర్డీవో మధు, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి,ఉద్యానవన శాఖ అధికారి సూర్యనారాయణ, ఆర్ అండ్ బి ఈ శ్రీనివాసరావు, పంచాయతీ రాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, ఎన్పీడీసీఎల్ ఎస్సీ బికం సింగ్, అశ్వరావుపేట తాసిల్దార్, డీఎస్పీ పాల్వంచ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి చల్లా ధర్మారెడ్డి పరామర్శ



తరంగాలు/నడికూడ :
నడికూడ మండలం కౌకొండ గ్రామ మాజీ సర్పంచ్ మేకల రమేష్ సతీమణి మేకల రజిత కొద్దిరోజుల క్రితం మృతి చెందడంతో ఆదివారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి రజిత చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం బాధిత కుంటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మృతికి గల కారణాలను కుటుంబసభ్యులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో ప్రజాప్రతినిధులు,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# రైతు భీమా దరఖాస్తు



తరంగాలు ,ఆలేరు ఆర్సీ :
రైతులకు జూన్ 28 వరకు కొత్తగా పట్టా బుక్ వచ్చిన వారికి మరియు ఇంత వరకు కూడా రైతు భీమా నమోదు చేసుకొని వారు రైతు భీమా నమోదు చేసుకోవాడానికి 04 ఆగస్టు 2024 చివరి తేదీ.గతంలో భీమా చేసుకున్నా రైతులు భీమాలో మార్పులు చేర్పులు లేదా నామిని మార్పు కోసం జూలై 30 చివరి తేదీ.రైతు భీమాకు కావలసిన పత్రాలు: 1 దరఖాస్తు ఫారం 2.రైతు పట్టా దారు పాస్ బుక్ (జిరాక్స్)3.రైతు ఆధార్ కార్డు (జిరాక్స్)4.నామిని ఆధార్ కార్డు(జిరాక్స్):-గమనిక 18 నుండి 59 సంవత్సరాలు వయస్సు ఉన్న రైతులు మాత్రమే భీమా నమోదు చేసుకోవాలి ఇంకా ఏమైనా మీకు సందేహాలు ఉంటే వ్యవసాయ అధికారులను సంప్రదించగలరు అని ఆత్మకూరు(ఎం)గ్రామ పంచాయతీ తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్ అన్నారు.

# ఉప్పొంగి ప్రవహిస్తున్న గోదావరి







- ముంపు ప్రాంతాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్
- అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దు
- పోలీసుల హెచ్చరికలు జారి
- పలు గ్రామాల మధ్య నిలిచిన రాకపోకలు
- బొగత జలపాతానికి పోటెత్తిన వరద

**వాజేడు, తరంగాలు/**
గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా తెలంగాణతో పాటు ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి ఉధృతంగా పెరిగి ఉగ్రరూపం దాలుస్తూ ప్రవహిస్తుండడంతో గోదావరిలో నీటి ప్రవాహం భారీగా పెరుగుతూ ములుగు జిల్లాలోని వాజేడు మండలం పేరూరు వద్ద సిడబ్ల్యూసి అంచనా ప్రకారం ఆదివారం సాయంత్రానికి 15.9 మీటర్లకు చేరడంతో తెలంగాణ చత్తీస్గఢ్ రాష్ట్రాల సరిహద్దులోని టేకులగూడెం గ్రామం వద్ద 163 జాతీయ రహదారిపై రేగిమాగు వాగు లోలెవెల్ మంతెన నీట మునిగింది. దీంతో అంతరాష్ట్ర రాకపోకలు స్తంభించాయి. ప్రమాద భరితంగా ఉన్నందున తెలంగాణ, చత్తీస్గడ్ రాష్ట్రాల మధ్య రోడ్డు రవాణాను అధికారులు నిలిపివేశారు. ఎవరు కూడా వంతెన దాటే ప్రయత్నం చేయకూడదని పేరూరు ఎస్ఐ గుర్రం కృష్ణ ప్రసాద్ హెచ్చరికలు జారీ చేస్తూ భారిగేట్లను ఏర్పాటు చేశారు. అలాగే చంద్రుపట్ల క్రాస్ రోడ్డు నుండి పేరూరుకు వెళ్లే రహదారిలో మర్రివాగు లోలెవెల్ వంతెన, గుమ్మడిదొడ్డి నుండి వాజేడుకు వెళ్లే కొంగల వాగు లోలెవెల్ వంతెన, పూసూరు నుండి బొమ్మనపల్లి, ఏడ్జర్లపల్లి వెళ్లే రహదారిలో బొమ్మనపల్లి వాగు లోలెవెల్ వంతెనలు గోదావరి నీటిలో మునిగి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

**-గోదావరి ముంపు ప్రాంతాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్**
ములుగు జిల్లా వాజేడు మండలంలో గోదావరి వరద ముంపు ప్రాంతాలను జిల్లా కలెక్టర్ దివాకర్ ఆదివారం మండలంలో పర్యటించి పరిశీలించారు. మండల పరిధిలోని పేరూరు గ్రామం వద్ద రహదారిని ముంచెత్తిన మర్రివాగు, టేకులగూడెం వద్ద నీట మునిగిన 163 వ జాతీయ రహదారిని కలెక్టర్ పరిశీలించారు. తెలంగాణ నయాగరా బొగత జలపాతం ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షానికి వరద పోటెత్తి ఉగ్రరూపం దాలుస్తూ ప్రవహిస్తుండడంతో కలెక్టర్ సందర్శించారు. అనంతరం బొగత జలపాతం ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఇందిరా క్రాంతి మహిళా శక్తి క్యాంటీన్ పనులను పరిశీలించారు. అనంతరం అధికారులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి వరదల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. అలాగే గుట్టపై నివసించే పెనుగోలు గిరిజనులకు నివాసం ఏర్పాటు చేసేందుకు మండల కేంద్రంలోని ఫారెస్ట్ స్థలాన్ని పరిశీలించారు. ఆయన వెంట అటవీ శాఖ డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, మండల అధికారులు, తదితరులు ఉన్నారు.

**-పోలీస్ వారి హెచ్చరికలు జారీ**
గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి నది, వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నందువలన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రవహిస్తున్న వాగులు, కాలువలు, నదులు, చెరువుల వద్దకు వెళ్లవద్దని, చెట్ల కింద, శిధిలావస్థలో ఉన్న గృహాలలో ఉండకూడదని, అడవులలో నుండి వచ్చే చిన్న చిన్న వాగులు సైతం ఉప్పొంగి వేగంగా ప్రవహిస్తున్నందున మారుమూల ప్రాంతాల ప్రజలు వాగులు దాటే ప్రయత్నం చేయరాదని, పశువులను మేపటానికి వెళ్ళే వారు వాగులు దాటకుండా వరద నీటికి గురి కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకొని సురక్షిత ప్రదేశంలో పశువులను మేపుకోవాలని, చేపల షికారుకు వెళ్ళే జాలర్లు చేపలు పట్టడానికి వెళ్లరాదని, నిత్యం వర్షం పడుతున్నందువలన విద్యుత్ అంతరాయం కలిగే అవకాశం ఉన్నందున అత్యవసర కమ్యూనికేషన్ కోసం మీ మొబైల్ ఫోన్‌లను ఫుల్ ఛార్జ్ పెట్టుకొని అవకాశం ఉంటే పవర్ బ్యాంక్ లను అందుబాటులో ఉంచుకోవాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ మనుగడ కోసం సురక్షిత ప్రాంతాలకు వెళ్లేందుకు అవసరమైన వస్తువులతో అత్యవసర కిట్ ని సిద్ధంగా ఉంచుకోవాలని, విలువైన డాక్యుమెంట్ లు, వస్తువులను తడవకుండా వాటర్ ప్రూఫ్ బ్యాగ్‌లలో ఉంచుకోవాలని, అవసరమైతే తప్ప బయటకు రావద్దని, విద్యుత్ స్తంభాలు తడిసి విద్యుత్ ప్రవహించే అవకాశం ఉన్నందువలన విద్యుత్ స్తంభాలు, పడిపోయిన విద్యుత్ వైర్ల నుండి దూరంగా ఉండి తడి చేతులతో విద్యుత్ పరికరాలను తాగొద్దని, సమీప షెల్టర్/పునరావాస కేంద్రాలపై అవగాహన కలిగి ఉండాలని, ప్రభుత్వం నిర్దేశించినప్పుడు వెంటనే సురక్షిత ప్రదేశాలకు వెళ్ళటానికి సిద్ధంగా ఉండాలని, ముఖ్యంగా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని వర్షాకాలంలో విస్తరించే వ్యాధుల పట్ల అవగాహన కలిగి వాటిని నివారించడానికి దోమతెరలను ఉపయోగించుకోవాలని, వరదల సమయంలో క్రిమి కీటకాలు, పాముకాటులకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని పోలీసులు మండల ప్రజలకు తెలియజేశారు.

# పోలీసులకు రేయిన్ కోట్స్ పంపిణీ

**-కత్తుల అభిలాష్ ఆధ్వర్యంలో అందజేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**



**తరంగాలు ప్రతినిధి/వరంగల్:**
అనునిత్యం ప్రజల మధ్యలో ఉంటూ వానను సైతం లెక్కచేయకుండా ప్రజల రక్షణ కొరకు నిలిచే ట్రాఫిక్ పోలీసులకు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కత్తుల అభిలాష్ ఆధ్వర్యంలో రెయిన్ కోట్ల పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే నాని రాజేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై సుమారు 150పైగా ట్రాఫిక్, సివిల్ పోలీసులకు రైన్ కోట్లను అందజేశారు. ఈ సందర్భంగా కత్తుల అభిలాష్ మాట్లాడుతూ ఎండ,చలి,వానను సైతం లెక్కచేయకుండా పోలీసులు వారి కుటుంబాన్ని వదిలేసి అనునిత్యం ప్రజల మధ్యలో ఉండి సేవలందిస్తూన్నారని అన్నారు.కాగా వర్షాకాలం నేపథ్యంలో విధులు నిర్వహిస్తున్న పోలీసులకు రైన్ కోట్లను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ ఏసీపీ కొత్త దేవేందర్ రెడ్డి రెడ్డి, వరంగల్ ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ, హన్మకొండ సిఐ సతీష్,ఎస్ఐలు పోలీస్సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బండి సాంబయ్యకు నివాళులు



**తరంగాలు ప్రతినిధి/పరకాల:**
పరకాల వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బండి సారంగపాణి తండ్రి బండి సాంబయ్య ముదిరాజ్ ప్రథమ వర్ధంతి సందర్భంగా శాసనమండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్ , పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.వారి వెంట పరామర్శించిన వారిలో ప్రజాప్రతినిధులు,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# పేద విద్యార్థి ఉన్నత చదువుకు చేయూత

**-ఎంపీ డా.కడియం కావ్య,ఎమ్మెల్యే కడియం శ్రీహరికి కృతజ్ఞతలు మనిర్వేశ్ రెడ్డి కుటుంబ సభ్యులు**



**తరంగాలు ప్రతినిధి/హన్మకొండ:**
పేద విద్యార్థి ఉన్నత చదువులకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి అండగా నిలిచారు. వేలేరు మండలం, మల్లికుదుర్ల గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ వీరారెడ్డి కుమారుడు మనిర్వేశ్ రెడ్డి ఎంసెట్ లో ర్యాంక్ సాధించి, కిట్స్ వరంగల్ సివిల్ ఇంజనీరింగ్ లో సీటు సాధించారు. కాలేజీ ఫీజు చెల్లించే ఆర్థిక స్థోమత లేకపోవడంతో విషయం తెలుసుకున్న ఎంపీ డా. కడియం కావ్య , ఎమ్మెల్యే కడియం శ్రీహరి, విద్యార్థి ఉన్నత చదువులను ప్రోత్సహిస్తూ ఆర్థిక సహాయం అందజేశారు. గతంలో కడియం ఫౌండేషన్ ద్వారా మనిర్వేశ్ రెడ్డి చదువులకు ఆర్థికంగా అండగా నిలిచిన ఎంపీ కడియం కావ్య మరోసారి తమ ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ....ఉన్నతమైన చదువులు చదివి సమాజానికి ఆదర్శంగా నిలవాలని విద్యార్థికి సూచించారు. మంచి పేరు తెచ్చుకోవాలని, ఉన్నత శిఖరాలు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కాలేజీ ఫీజుకు ఆర్థిక సహాయాన్ని అందించిన ఎంపీ డా. కడియం కావ్యకి, ఎమ్మెల్యే కడియం శ్రీహరికి మనిర్వేశ్ రెడ్డి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోదేలా రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ మహిషాసుర మర్ధిని అమ్మవారి బోనాలు





**తరంగాలు/అడవిదేవులపల్లి:**
అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని శ్రీ శ్రీ శ్రీ మహిషాసుర మర్ధిని అమ్మవారికి ఆషాడ మాసం బోనాలు అంగరంగ వైభవంగా ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి బోనం సమర్పించి గ్రామ ప్రజలు మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్ , కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ చైర్మన్ కంచుకొమ్ముల శ్రీనివాస్, పసుపులేటి శ్రీనివాస్, పసుపులేటి ఆంజనేయులు, పసుపులేటి అజయ్ ,పాటిబండ్ల సైదయ్య, రవి, తదితరులు పాల్గొన్నారు.

# గురుపౌర్ణమి వేడుక




హైదరాబాద్ లో నిర్వహించిన గురుపౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న ప్రజాఏక్తా పార్టీ జాతీయ అధ్యక్షుడు బోనాల శ్రీనివాస్.

# చిన్నారులను ఆశీర్వదించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య



**తరంగాలు ప్రతినిధి/ జఫర్గడ్ :**
బండ్ల కరుణాకర్ పెద్ద కుమార్తె విశ్వజ్ఞ చిన్న కుమార్తె శ్వేత ల నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ మహొత్సవ కార్యక్రమం హన్మకొండలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య హాజరై చిన్నారులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు ,పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఉన్నతికి పాటుపడతా

**-ఇమ్రాన్ బాబా**



**కల్వకుర్తి తరంగాలు/**
యువజన కాంగ్రెస్ కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుని బరిలో నిల్చిన ఇమ్రాన్ బాబా యువజన కాంగ్రెస్ కార్యకర్తలకు ఆగస్ట్ 5న జరిగే ఎన్నికల్లో తనని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నుకుంటే కార్యకర్తల అభ్యున్నతికి పార్టీ ఎదుగుదలకు పాటుపడతానని రాహుల్ గాంధీ స్ఫూర్తితో పని చేస్తానని బాబా ఒక ప్రకటనలో తెలిపారు.

# మైలారంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



రాయపర్తి మండలంతరంగాలు/
మండలంలోని మైలారం గ్రామం సమీపంలోని సాయిబాబా దేవాలయంలో శ్రీ శిరిడి సాయిబాబా వారి గురు పౌర్ణమి సందర్భంగా శ్రీ షిరిడి సాయిబాబా వారి ప్రత్యేక కార్యక్రమంలో భాగంగాఆదివారం మైలారం గ్రామం రాయపర్తి మండలం లోని శిరిడి సాయిబాబా మందిర గురుపూజోత్సవం కార్యక్రమంలో భాగంగా శ్రీ షిరిడి సాయిబాబా వారికి కాకడ హారతి,సుప్రభాతము, అభిషేకము,సత్య వ్రతములు,మధ్యాహ్న హారతి హారతి తో పాటు సాయిబాబా వారిని సాయంత్రం గ్రామంలోని ఊరేగింపు కార్యక్రమం కూడా ఉంటుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పూజలు నిర్వహించు సాయి సేవక్ శ్రీమతి కె లక్ష్మి వరంగల్, సిహెచ్ వేణు కుమార్, ఉప్పుగళ్ల శ్రీనివాస్, ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బొమ్మినేని బుచ్చిరెడ్డి, మాజీ జెడ్పిటిసి రంగు కుమారస్వామి, సంధి వంశీధర్ రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి, మోహన్ రెడ్డి, సంధి బుచ్చిరెడ్డి ,ఉప్పుగల కృష్ణమూర్తి, సాయి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# హత్య చేసారా..? ఆత్మహత్య చేసుకున్నదా..?

**- హత్యను ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు ప్రయత్నిస్తున్నారు మృతురాలి బంధువుల ఆరోపణ**
**- మృతురాలు యొక్క అన్నా దారావత్ భాష తండ్రి బిచ్య పిర్యాదు మేరకు**
**- అనుమానాస్పద మృతిగా కేసు నమోదు ఎస్ ఐ జి వెంకన్న**





పర్వతగిరి, తరంగాలు/
పర్వతగిరి మండలంలో చింత నెక్కొండ శివారు బోటికాడి తండా లో భూక్యా తార (32)అనుమానాస్పద స్థితిలో మహిళా మృతి చెందింది. మృతురాలి భర్త చిరంజీవి పది సంవత్సరాల క్రితం అనుమానాస్పద స్థితిలో మృతిచెందగా తన సోదరుడు భూక్య బాలాజీ పై ఆరోపణలు వచ్చాయి. మృతురాలికి కుమారుడు భరత్ (13) ఉన్నాడు. కుటుంబ కలహాలే ఈ అనుమానాస్పద మృతికి గల కారణమని మృతురాలి బంధువులు ఆరోపిస్తున్నారు. భర్త మృతిచెందిన తరువాత మృతురాలు తార తల్లి గారైన నెక్కొండ మండలం పెద్దకోర్పోలు శివారు శక్రు తండాలో సోదరులతో కలిసి నివాసం ఉంటుంది.ఇటీవల మృతురాలి బావ భూమిని అమ్మనివ్వ కుండా తాను కోనకుండా ఇబ్బందులకు గురి చేశారని ఆరోపిస్తున్నారు.శనివారం మధ్యానం భూమిని కోనుగోలు చేస్తామని పిలిపించి రాత్రి తిన్న తరువాత అర్థ రాత్రి ఊపిరాడకుండా ముక్కు నోరు ముసి చనిపోయిన తర్వాత పురుగుల మందు నోట్లో పోసి ఆత్మ హత్యగా చిత్రీకరి స్తున్నారని స్థానికులు మృతిరాలి బంధువులు ఆరోపిస్తున్నారు.
అనుమానితుని ఇంటికి వద్ద ఉద్రిక్తత మృతురాలి తార భర్త సోదరుడైన భూక్యా బాలాజీ అనే వ్యక్తి తారను హత్య చేశాడని ఆరోపిస్తూ బాలాజీ కి సంబంధించిన ఇంటి వద్ద మృతదేహాన్ని ఉంచారు. మృతురాలికి మృతురాలి కుమారుడికి న్యాయం జరిగేంత వరకు మృతదేహాన్ని ఇక్కడే ఉంచుతామని మృతురాలి తరపున బంధువులు అంటున్నారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు ఎస్ ఐ జి వెంకన్న పర్వతగిరి మండలం బోటికాడి తండా కు చెందిన భుక్య తార భర్త చిరంజీవి ,వయసు 34 సంవత్సరాలు, కులం లంబాడ వృత్తి వ్యవసాయం తేదీ 20.07.2024 నాడు రాత్రి 11.00 గంటలకు పురుగుల మందు వలన నోటినుండి నురగ వస్తూ అనుమానాస్పద స్థితిలో చనిపోయినదని తన మరణం పై అనుమానం కలదని. మృతురాలు యొక్క అన్నా దారావత్ భాష తండ్రి బిచ్య నివాసం వెంకట్ తండా మండలం నెక్కొండ అను అతను ఫిర్యాదు ఇవ్వగా అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పర్వతగిరి ఎస్సై జి. వెంకన్న తెలిపారు.

# కాలు పెట్టేందుకు ఖాళీగా లేదు అడుగు తీసి అడుగు వేసేదెలా?

**- అధ్వానంగా అంతర్గత రోడ్లు**
**- బురదమయంగా తండాల రహదారులు**
**- సీసీ రోడ్డు నిర్మించాలని స్థానికుల వేడుకోలు**



పర్వతగిరి, తరంగాలు/
కాలు పెట్టేందుకు ఖాళీగా లేదు నాటు వేసే బురద పొలానికి ఏం తక్కువ కాదన్నట్లు తండాల్లోని అంతర్గత రోడ్డు అధ్వానంగా తయారైంది. అడుగు తీసి అడుగు వేయాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు. మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు రోడ్లపై నీరు నిలిచి కుంటలను తలపిస్తోంది. గుంత లోతు తెలియక జారీ పడితే ఇక అంతే సంగతి అన్నట్టు ఉంది, ఈ రోడ్డు పై ప్రయాణం. పర్వతగిరి మండలంలోని ఇస్లావత్ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని మూడు తండాలో అంతర్గత రోడ్డు బురదమయంగా మారి నడవలేని స్థితిలో ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వంలో కూడా తండాల్లోని అంతర్గత రోడ్లు బురదమయంగా మారి ఇబ్బందులు పడుతున్నామని స్థానిక ప్రజా ప్రతినిధులకు విన్నవించినా కనీసం తట్టెడు మట్టి పోయలేదని చెబుతున్నారు. ప్రస్తుతం వానాకాలం సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో గత మూడు రోజులుగా ముసురేసిన వానతో అంతర్గత రోడ్లు చిత్తడిగా మారి నానా అవస్థలు పడుతున్నామని తండా వాసులు అంటున్నారు. రోడ్డు పై గుంతలు ఏర్పడడంతో వర్షపు నీరు నిలిచి పొలాన్ని తలపిస్తుంది. దీంతో ఎవరైనా అటు వైపు వెళ్తే భారీ గుంతలో పడి ప్రాణాల మీదకు తెచ్చుకునే ప్రమాదం ఉంది . మరో రెండు, మూడు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో బురద రోడ్డు పై తాము ఎలా వెళ్లేది అంటూ గిరిజనులు విచారం వ్యక్తం చేస్తున్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అయిన తమ సమస్యలు తీరుతాయని గిరిజనులు ఆశాభావం వ్యక్తంచేస్తున్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు స్పందించి తమ సమస్యలపై ప్రతేక దృష్టి సారించాలని , గిరిజన గ్రామాల్లోని అంతర్గత రోడ్లను సీసీ రోడ్డుగా నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. తమ తండాలో బురదమయంగా మారిన రోడ్డు విషయంలో స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ చూపి మొరం పోసి మరమ్మతు పనులు చేయించాలని వేడుకుంటున్నారు. తమ బాధలు తీర్చి, ప్రతి గిరిజన గ్రామాల్లోని అంతర్గత రోడ్లను సీసీ రోడ్లుగా నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని కోరుతున్నారు.

# బాల్య మిత్రుల ఆర్థిక సహాయం అందజేత



కేసముద్రం, తరంగాలు/
మండలంలోని కేసముద్రం విలేజ్ గ్రామానికి చెందిన దేశ బోయిన కుమార్ తండ్రి ఇటీవల మృతిచెందగా ఆయన 1993- 94 బ్యాచ్ పదవతరగతి మిత్రులందరు కలిసి రూ.17 వేల ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కష్ట కాలంలో ఆదుకోవడం తోటి మిత్రులుగా మా బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కముటం స్వామి, సట్ల శ్రీనివాస్, ఎస్.కె అఫ్జల్, చిల్లం చర్ల సతీష్, నీలం దుర్గేష్, కమటం శ్రీనివాస్, కమటం పెద్ద స్వామి, రడం నారాయణ ,వేమిశెట్టి వేణు, కీర్తి సుధాకర్ ,బోనగిరి శ్రీధర్, కట్కూరి శ్రీనివాస్ ,ఎండి.గుమ్ షావళి తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి నిత్యవసరాలు పంపిణీ చేసిన ఎస్.ఆర్.ఆర్ అధినేత శ్రీనివాస్ రెడ్డి

**-ఆపదలో ఎవరున్నా అండగా నేనున్నానంటున్న ఎస్.ఆర్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.**



రాయపర్తి మండలం తరంగాలు/
రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామానికి నిరుపేద కుటుంబానికి చెందిన వెంకటమ్మ మరణించగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్ టీం ఆధ్వర్యంలో ఆదివారం నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు ఒక క్వింటా బియ్యము పంపిణీ చేయడం జరిగింది.నిరుపేద కుటుంబాలకు సేవలు చేస్తున్న ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కు తెలంగాణ రాష్ట్ర ఎస్టి సెల్ ఉపాధ్యక్షుడు సురేంద్ర రాథోడ్ నాయక్ ఆ కుటుంబ సభ్యులకు ఎలాంటి అవసరాలు ఉన్న ఆదుకుంటామని ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఆ కుటుంబ సభ్యులు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ మా కుటుంబ ఆర్థిక పరిస్థితి ,మా అవసరాన్ని గుర్తించి వారు ఆదుకున్నందుకు ఎల్లప్పుడు వారికి రుణపడి ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త కిరణ్ కుమార్ రెడ్డి, ఎన్ ఎస్ యు పి ఎస్ సి సుధాకర్ గ్రామ పెద్దలు కుందూరు జయపాల్ రెడ్డి, తాటిపల్లి నాగేష్, బిక్షపతి, చిట్యాల వెంకన్న, బూడిద మహేష్, బుచ్చిరెడ్డి గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలకు కులిన ఇల్లు

**- ప్రభుతం ఆదుకోవాలని వేడుకోలు**





మహాముత్తారం,తరంగాలు/
గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ములుగుపల్లి గ్రామానికి చెందిన పురుషోత్తం రామక్క ఇల్లు పూర్తిగా కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో ఇంట్లో రామక్క భర్త రాజయ్య కొడుకు పోచయ్య నిద్రపోతూ ఉన్నారు.ప్రమాదం జరిగిన సమయంలో చుట్టూ పక్కల వారు చేరుకొని వారిని బయటకు తిశారు.ఈ ప్రమాదంలో కుటుంబ సభ్యులకు స్వల్ప గాయాలయ్యాయి.ప్రభుత్వం ఇల్లు మంజూరు చేసి వారిని ఆదుకోవాలని ఈసందర్భగా గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని కోరారు.

# బిజినెస్

## ఆ వస్తువులపై రూపాయి డిస్కౌంట్! ఫుట్‌బాల్ ఆడుకుంటున్న నెటిజన్లు.. పూర్తి వివరాలు..

## ఫ్లిప్‌కార్ట్‌తో జతకట్టిన బజాజ్ కంపెనీ.. ఇకపై ఆన్‌లైన్‌లో కూడా బైక్స్ ఆర్డర్ షురూ




భారతదేశంలో ఇటీవల కాలంలో ఈ-కామర్స్ సైట్స్ ద్వారా అమ్మకాలు బాగా పెరిగాయి. ఈ-కామర్స్ సైట్స్ అయిన అమెజాన్, ఫ్లిప్ కార్ట్ ప్రత్యేక ఆఫర్లతో సేల్స్ డేస్‌ను నిర్వహించడంతో వినియోగదారులు ఆన్‌లైన్ షాపింగ్‌ను ఇష్టపడుతున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు కూడా డెలివరీ నెట్‌వర్క్‌ను విస్తరించడంతో అమ్మకాలు తారాస్థాయికు చేరాయి. తాజాగా ప్రముఖ కంపెనీ అయిన బజాజ్ ఆటో భారతీయ ఈ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్‌తో కలిసి పనిచేసినట్లు ప్రకటించింది. ఫలితంగా బజాజ్ మోటార్‌సైకిళ్ల మొత్తం శ్రేణి ఇప్పుడు ఫ్లిప్‌కార్ట్‌లో ఆన్‌లైన్‌లో కొనుగోలు చేయడానికి అందుబాటులో ఉంటాయి. ప్రారంభ దశలో ఈ సదుపాయం భారతదేశంలోని 25 నగరాల్లో మాత్రమే అందుబాటులో ఉంది, అయితే కంపెనీ క్రమంగా దాని పరిధిని విస్తరిం ఫ్లిప్‌కార్ట్ కూడా ఇకపై వినియోగదారులు ఎలాంటి శ్రమ లేకుండా తక్కువ ధరకే బజాజ్ బైక్స్‌ను అందిస్తామని ప్రకటించింది. అయితే ఆన్‌లైన్ విక్రయాలను పెంచేందుకు బజాజ్ ఇప్పటికే ప్రత్యేక ఆఫర్లను ప్రకటించింది. రూ.5,000 తక్షణ తగ్గింపుతో పాటు 12 నెలల నో-కాస్ట్ ఈఎంఐ, బ్యాంకు కార్డుల ఆఫర్లను అందిస్తుంది. బజాజ్ ప్రస్తుత పోర్ట్‌ఫోలియోలో భారతదేశంలో వివిధ రకాల ద్విచక్ర వాహనాలు ఉన్నాయి. ప్రపంచంలోనే మొట్టమొదటి సీఎన్‌జీతో నడిచే మోటార్‌సైకిల్ ఫ్రీడమ్‌ను ఇటీవల బజాజ్ విడుదల చేసింది. బజాజ్ లైనప్‌లోని ఇతర బైక్‌లలో ప్లాటినా 100 నుంచి డొమినార్ 400, పల్సర్ ఎన్ఎస్ 400 జెడ్ వంటి పెర్ఫార్మెన్స్ మోటార్‌సైకిళ్లు వంటి సరసమైన ధరలక ఫ్లిప్‌కార్ట్‌లో అందుబాటులో ఉండనున్నాయి. అలాగే బజాజ్ కంపెనీకు చెందిన ఎలక్ట్రిక్ స్కూటర్‌ను ఫ్లిప్ కార్ట్‌లో విక్రయించనుంది. ప్రస్తుతం ఈ-చేతక్ ధరలు రూ. 1.10 లక్షలు (ఎక్స్-షోరూమ్) నుంచి ప్రారంభం అవుతున్నాయి

అమెజాన్ ప్రైమ్ డే సేల్ అంటే వినియోగదారులకు పండగే. అతి తక్కువ ధరలకు అనేక వస్తువులను సొంతం చేసుకునే ఈ అవకాశం కోసం ఎదురు చూస్తూ ఉంటారు. స్మార్ట్ ఫోన్లు, ఇయర్ ఫోన్లు, ట్యాబ్ లు, ఇతర ఎలక్ట్రానిక్స్ వస్తువులను అమెజాన్ భారీ తగ్గింపు ధరలకే విక్రయిస్తోంది. జూలై 20, 21 తేదీలో అమెజాన్ ప్రైమ్ డే సేల్ జరుగుతోంది. అయితే ఈ సేల్ లో కొన్ని వస్తువులపై కేవలం ఒక్క రూపాయి డిస్కౌంట్ ఇవ్వడంపై సోషల్ మీడియాలో నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. రెండు రోజుల సేల్.. అమెజాన్ ప్రైమ్ డే సేల్ జూలై 20 ప్రారంభమై రెండు రోజులు జరుగుతుంది. దీనిలో ప్రైమ్ మెంబర్లకు వివిధ వస్తువులపై ప్రత్యేక ఆఫర్లు అందజేస్తున్నారు. అనేక టాప్ బ్రాండ్‌లపై ఎపిక్ డీల్స్ అందిస్తున్నట్టు అమెజాన్ ప్రకటించింది. వివిధ రకాల వస్తువులపై 65 శాతం వరకు తగ్గింపును అందిస్తోంది.

**నెటిజన్ల పోస్టులు..**

అమెజన్ సేల్ లో కొన్ని వస్తువులపై అత్యంత తక్కువ తగ్గింపు ఇస్తున్నట్టు కొందరు నెటిజన్లు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. కేవలం ఒక్క రూపాయి మాత్రమే డిస్కౌంట్ లభించిందని చెబుతూ




ఆ స్క్రీన్ షాట్ షేర్ చేస్తున్నారు. వీటిని చూపుతూ వ్యంగ్యంగా కామెంట్లు చేస్తున్నారు. ఒక సోషల్ మీడియా వినియోగదారు ఒక స్క్రీన్‌షాట్‌ను అప్ లోడ్ చేశారు. దానిలో రూ.3,499 విలువైన ఒక వస్తువు రూ.3,498కి అందుబాటులో ఉన్నట్లు చూపుతోంది. అంటే కేవలం ఒక్క రూపాయి మాత్రమే తగ్గింపు లభిస్తుంది. మరొకరు రూ.1,16,000 విలువైన వస్తువు రూ.1,15,990 అందుబాటులో ఉన్నట్టు పోస్ట్ చేశారు. అంటే కేవలం పది రూపాయలు మాత్రమే డిస్కౌంట్ ఇస్తున్నారు. మరొకరు తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. ఆయన వైర్‌లెస్ పవర్‌బ్యాంక్ కొనాలనుకుని ప్రైమ్ సేల్ కోసం ఎదురు చూస్తున్నారు. నిన్నటి వరకూ దాని ధర రూ. 1600. నేడు సేల్ లో రూ.1708 గా ఉందని, బ్యాంకు కార్డు ద్వారా దానిపై రూ.80 క్యాష్ బ్యాక్ ప్రకటించారని తెలిపారు.

ఈ డిస్కౌంట్లపై నెటిజన్లు వ్యంగ్యంగా వ్యాఖ్యానాలు చేశారు. కౌన్ బనేగా కరోడ్ పతి (కేబీసీ)లో అమితాబ్ బచ్చన్ మాట్లాడినట్టుగా "క్యా కీజియేగా ఇత్నీ ధనరాశి కా (ఇంత సంపదతో మీరు ఏమి చేస్తారు) అంటూ చమత్కరించారు.

**అమెజాన్ ప్రైమ్ డే డీల్స్..**

అమెజాన్ డిస్కౌంట్లు ఆటోమేటెడ్ సిస్టమ్స్, స్ట్రాటజిక్ ప్లానింగ్ ఉపయోగించి నిర్ణయిస్తారు. ఉపకరణాలు, ఎలక్ట్రానిక్స్, గాడ్జెట్‌లు, మరికొన్నింటిపై అమెజాన్ 65 శాతం వరకూ తగ్గింపులు అందిస్తోంది. కాబట్టి సోషల్ మీడియాలో భాగస్వామ్యం చేయబడిన పోస్టులు చాలా అసాధారణమైనవి చెప్పవచ్చు.

## జియో సరికొత్త రికార్డ్.. చైనా కంపెనీలను వెనక్కి నెట్టి మరీ..

టెలికం రంగంలో జియో సృష్టించిన సంచలనం ఎలాంటిదో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అప్పటి వరకు ఇంటర్నెట్ డేటాను ఆచితూచి ఉపయోగించిన యూజర్లు జియో రాకతో ఎడాపెడా వాడేయడం మొదలు పెట్టారు. తక్కువ ధరకే డేటా అందుబాటులోకి రావడంతో చాలా మంది జియో యూజర్లుగా మారారు. దేశంలో అత్యంత త్వరగా ఎక్కువ మంది సబ్‌స్క్రైబర్లు సంపాదించుకున్న సంస్థగా జియో రికార్డు సృష్టించింది. ఇదిలా ఉంటే తాజాగా జియో మరో అరుదైన రికార్డును సొంతం చేసుకుంది. డేటా వినియోగంలో జియో ప్రపంచంలోనే నెంబర్ వన్ కంపెనీగా అవతరించింది. ఎంతలా అంటే జియో డేటా వినియోగం ఏకంగా 4400 కోట్ల జీబీని




మించిపోయింది. గతేడాదితో పోల్చితే ఇది ఏకంగా 33 శాతం అధికం కావడం గమనార్హం. చైనాకు చెందిన బడా కంపెనీలను సైతం జియో వెనక్కి నెట్టడం గమనార్హం. రిలయన్స్ జియో తాజాగా వెల్లడించిన జూన్ త్రైమాసిక గణాంకాల్లో ఈ వివరాలు వెల్లడించింది. దేశంలోని మొబైల్ యూజర్లలో సగటును రోజుకు 1 జీబీ కంటే ఎక్కువ డేటాను ఉపయోగిస్తున్న ఏకైక కంపెనీగా జియో సరికొత్త రికార్డును నెలకొల్పింది. మరీ ముఖ్యంగా జియో యూజర్లు 5జీ డేటాను విరివిగా ఉపయోగిస్తున్నారు. పెద్ద మొత్తంలో 5జీ డేటా ఉపయోగిస్తున్న జియో కసమర్ల సంఖ్య ఏకంగా 13 కోట్లకు చేరడం విశేషం. ప్రస్తుతం జియో 5జీకి ఎలాంటి ఛార్జీలు వసూలు చేయడం లేదు. కొందరు యూజర్లకు 4జీ డేటాతోనే అన్‌లిమిటెడ్ 5జీ డేటాను అందిస్తోంది. ప్రస్తుతం జియోకు భారత్‌లో 49 కోట్ల మంది యూజర్లు ఉన్నారు. గడిచిన ఒక్క ఏడాదిలోనే జియోకు 4 కోట్ల మంది కొత్త సబ్‌స్క్రైబర్లు చేరడం విశేషం.

# స్పోర్ట్స్

## 'టీమిండియా రాకున్నా టోర్నీ ఆగదు'.. పాక్ పేసర్

పాకిస్థాన్ ఆతిథ్యమిస్తున్న చాంపియన్స్ ట్రోఫీ లో భారత జట్టు ఆడడంపై అనిశ్చితి నెలకొంది. భద్రతా కారణాల రీత్యా టీమిండియాను దాయాది గడ్డ మీదకు పంపేందుకు బీసీసీఐ సిద్ధంగా లేదు. అందుకని ఆసియా కప్ మాదిరిగానే ఈ మెగా టోర్నీని హైబ్రిడ్ మోడల్ లో నిర్వహించాలని డిమాండ్ వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ పేసర్ హసన్ అలీ సంచలన వ్యాఖ్యలు చేశాడు. చాంపియన్స్ ట్రోఫీలో భారత్ ఆడకున్నా ఏం నష్టం లేదని, క్రికెట్ ఏమీ ఆగిపోదని అలీ అన్నాడు. ఆదివారం హసన్ అలీ తమ దేశంలోని సమా టీవీలో మాట్లాడాడు. "చాంపియన్స్ ట్రోఫీ కోసం ఒకవేళ భారత జట్టు రాకున్నా మేము టోర్నీ ఆడేస్తాం. టీమిండియా రానంత మాత్రాన క్రికెట్ ఆగిపోదుగా' అని అలీ వెల్లడించాడు. వచ్చే ఏడాది ఫిబ్రవరి, మార్చి మధ్య పాక్ గడ్డపై చాంపియన్స్ ట్రోఫీ జరుగనుంది. ఇప్పటికే ఈ మెగా టోర్నీ నిర్వహణకు



పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఏర్పాట్లు ముమ్మరం చేసింది. కొత్త స్టేడియాలను నిర్మించడమే కాకుండా అన్ని రకాల వసతులు కల్పించే పనిలో పీసీబీ నిమగ్నమైంది. అంతేకాదు టీమిండియా మ్యాచ్‌ల షెడ్యూల్‌ను కూడా ఐసీసీకి నివేదించింది. కానీ, బీసీసీఐ మాత్రం పాక్‌కు జట్టును పంపేదే లేదని భీష్మించుకుంది. దాంతో, ఈ మెగా టోర్నీలో రోహిత్ సేన ఆడుతుందా? లేదా? అనే సందేహం ఇంకా కొనసాగుతూనే ఉంది.


## పాండ్యా కెప్టెన్సీపై సందేహం.. అంతా చీఫ్ సెలెక్టర్ పనేనా..?

పొట్టి ప్రపంచ కప్ ఫైనల్ హీరో హార్దిక్ పాండ్యా కు ఇప్పుడు గడ్డుకాలం నడుస్తోంది. ఓవైపు టీ20 కెప్టెన్సీ పోయిందనే బాధలో ఉండగానే.. భార్య నటాషా స్టాంకోవిక్‌తో విడాకుల ప్రకటన పాండ్యా పరిస్థితికి అద్దం పడుతోంది. వరల్డ్ కప్ హీరోగా స్వదేశం వచ్చిన ఈ ఆల్‌రౌండర్‌కు అందలం దక్కకపోగా.. కెప్టెన్‌గా తప్పించడాన్ని మాజీలు తప్పుపడుతున్నారు. అయితే.. పాండ్యాను పొట్టి ఫార్మాట్ సారథిగా తొలగించాలనే నిర్ణయం చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ దే అని వార్తలు వినిపిస్తున్నాయి. శ్రీలంక పర్యటన కోసం స్క్వాడ్‌ను ప్రకటించడానికి ముందు హార్దిక్ కెప్టెన్సీ పట్ల అగార్కర్ అనుమానం వ్యక్తం చేశాడట. ఐపీఎల్ 17వ సీజన్‌లో ముంబై ఇండియన్స్ కెప్టెన్‌గా పాండ్యా వైఫల్యంపై హెడ్‌కోచ్ గౌతం గంభీర్‌తో చర్చించాడట. టీ20 వరల్డ్ కప్ 2026ను దృష్టిలో



పెట్టుకొని నమ్మదగ్గ నాయకుడు అవసరమని అగార్కర్ అభిప్రాయం వ్యక్తం చేయగా.. గంభీర్ కూడా ఏకీభవించినట్టు సమాచారం. దాంతో, ఇద్దరూ కలిసి పొట్టి ఫార్మాట్ స్పెషలిస్ట్ అయిన సూర్యకుమార్ యాదవ్ పేరు ఖరారు చేసినట్టు తెలుస్తోంది. వచ్చే రెండేండ్లలో సొంతగడ్డపై టీ20 వరల్డ్ కప్ ఉంది. ఆలోపు బలమైన జట్టును తయారుచేయాలని అగార్కర్, గంభీర్ భావించారు. అందుకనే శ్రీలంకతో టీ20 సిరీస్‌కు సూర్యకుమార్‌ను కెప్టెన్‌గా, శుభ్‌మన్ గిల్‌ను వైస్ కెప్టెన్‌గా ఎంపిక చేశారు. హెడ్‌కోచ్‌గా గౌతం గంభీర్‌కు ఇదే తొలి సిరీస్. దాంతో, ఈ పర్యటనను విజయంతో ముగించాలని గౌతీ పట్టుదలతో ఉన్నాడు.

## లక్నో కోచ్‌గా లక్ష్మణ్.. ఓపెనర్లను వదిలేస్తున్న ఢిల్లీ..?



భారత మాజీ క్రికెటర్ వీవీఎస్ లక్ష్మణ్ ఐపీఎల్‌లో కొత్త ఇన్నింగ్స్ మొదలెట్టనున్నాడు. జింబాబ్వే పర్యటనలో భారత జట్టుకు తాత్కాలిక కోచ్‌గా పనిచేసిన ఈ హైదరబాదీ ఐపీఎల్ జట్టుకు ప్రధాన కోచ్‌గా బాధ్యతలు చేపట్టనున్నాడు. లక్నో సూపర్ జెయింట్స్ ఫ్రాంచైజీ కోచ్‌గా లక్ష్మణ్ నియమితులవ్వనున్నాడు. పదిహేడో సీజన్‌లో ఆస్ట్రేలియా దిగ్గజం జస్టిన్ లాంగర్‌కు లక్నో కోచ్ బాధ్యతలు అప్పజెప్పింది. అయినా సరే లక్నో జట్టు ప్లే ఆఫ్స్ దాటలేకపోయింది. అందుకని ఈసారి భారత జట్టుకు కోచ్‌గా పనిచేసిన అనుభవమున్న లక్ష్మణ్‌కు హెడ్ కోచ్ పదవి ఆఫర్ చేయాలని లక్నో మేనేజ్‌మెంట్ భావిస్తోంది. ఒకవేళ లక్ష్మణ్ ఐపీఎల్ కోచ్ అవతారం ఎత్తితే.. భారత జట్టు బ్యాటింగ్ కోచ్‌గా పనిచేసిన విక్రమ్ రాథోర్ నేషనల్ క్రికెట్ అకాడమీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపడుతాడని టాక్.

**ఓపెనర్లపై వేటు**

ఇండియన్ ప్రీమియర్ లీగ్ మెగా వేలం కోసం అన్ని ఫ్రాంచైజీలు సిద్ధమవుతున్నాయి. 18వ సీజన్‌లో ఎవరిని అట్టిపెట్టుకోవాలి? ఎవరిని వదిలించాలి? అనేదానిపై కసరత్తు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో మెగా టోర్నీలో ఒక్కసారి కూడా టైటిల్ కొట్టని ఢిల్లీ క్యాపిటల్స్ కీలక నిర్ణయం తీసుకోనుంది. ఇప్పటికే హెడ్‌కోచ్ రికీ పాంటింగ్‌ను వదిలించుకున్న ఢిల్లీ.. తాజాగా డాషింగ్ ఓపెనర్లు పృథ్వీ షా, డేవిడ్ వార్నర్‌లను సైతం వద్దనుకుంటోంది.




## అఫీషియల్ : ఇండిపెండెన్స్ బరిలో రవితేజ 'మిస్టర్ బచ్చన్'

మాస్ మహరాజా రవితేజ, దర్శకుడు హరీశ్ శంకర్ కాంబోలో వస్తున్న తాజా చిత్రం 'మిస్టర్ బచ్చన్' 'నామ్ తో సునా హెూగా' అనేది ఈ సినిమా ట్యాగ్‌లైన్. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే ఈ మూవీ నుంచి టైటిల్ పోస్టర్‌తో పాటు షో రీల్ విడుదల చేయగా.. రవితేజ తన ఫేవరేట్ లెజెండరీ యాక్టర్ అమితాబ్ పోజ్‌లో కనిపిస్తూ మూవీ లవర్స్‌ను ఇంప్రెస్ చేస్తున్నాడు. ఇదిలావుంటే ఈ మూవీ విడుదల తేదీని తాజాగా మేకర్స్ ప్రకటించారు. ఈ సినిమాను ఇండిపెండెన్స్ కానుకగా ఆగష్టు 15న విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ ఎక్స్ వేదికగా ప్రకటించింది. అయితే ఇప్పటికే ఈ డేట్‌లో రామ్ పోతినేని పూరి కాంబోలో వస్తున్న డబల్ ఇస్మార్ట్‌తో పాటు తమిళం నుంచి విక్రమ్ పా. రంజిత్ కాంబోలో వస్తున్న తంగలాన్ విడుదల కానుంది. దీంతో మిస్టర్ బచ్చన్ కూడా ఆగష్టు 15న వస్తుండటంతో బిగ్ క్లాష్ అవ్వనుంది. మిరపకాయ్ సినిమా తర్వాత రవితేజ, హరీశ్ శంకర్ కాంబోలో ఈ సినిమా వస్తుండడంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. రవితేజ ఈ చిత్రంలో అమితాబ్‌బచ్చన్ అభిమానిగా కనిపించనున్నాడు. ఈ చిత్రంలో రవితేజ ఇన్‌కమ్ టాక్స్ ఆఫీసర్‌గా కనిపించబోతున్నాడు.

## ఈ విషయం మీకు అర్థమవుతుంది.. ఒకసారి చూడండి..

### రఘుతాత కాంట్రవర్సీపై స్పందించిన కీర్తి సురేష్..



టాలీవుడ్ ఇండస్ట్రీలో టాప్ హీరోయిన్లలో కీర్తి సురేష్ ఒకరు. తెలుగు, తమిళం భాషలలో వరుస సినిమాలతో బిజీగా ఉన్న కీర్తి.. ప్రస్తుతం హిందీలో బ్యాక్ టూ బ్యాక్ ఆఫర్స్ అందుకుంటుంది. ప్రస్తుతం బీటౌన్ హీరో వరుణ్ ధావన్ సరసన ఓ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే.తాజాగా రాఘుతాత మూవీ కాంట్రవర్సీపై స్పందించింది. కీర్తి సురేష్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన ఈ సినిమాకు సుమన్ కుమార్ దర్శకత్వం వహించారు. ఆగస్ట్ 15న ఈ సినిమా విడుదల కానుంది. ఈ క్రమంలోనే తాజాగా జరిగిన ఆడియో విడుదల కార్యక్రమంలో పాల్గొన్న కీర్తి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది.రఘుతాత సినిమాను విభిన్నమైన కథతో తెరకెక్కించాం. ఒక మహిళ ఎదుర్కొనే సవాళ్ల గురించి మాత్రమే ఇందులో చూపించాం. మంచి సందేశాన్ని ఇవ్వాలనుకున్నాం. సినిమా చూస్తే తప్పకుండా ఈ విషయం మీకు అర్థమవుతుంది. రాజకీయపరమైన వివాదాలు ఏమి లేవు ఇది కామెడీ సినిమా అన్నారు.అలాగే ఈ సినిమాలోని పాటలు తనకు చాలా బాగా నచ్చాయని.. ఈ సినిమా ఆడియో విడుదల కోసం చాలా కాలంగా ఎదురుచూస్తున్నానని అన్నారు. ప్రేక్షకులు తప్పకుండా ఈ పాటలకు కనెక్ట్ అవుతారని అన్నారు. ఈ చిత్రాన్ని హెూంబలే ఫిల్మ్ సంస్థ నిర్మించింది.దృఢ సంకల్పం ఉన్న ఓ మహిళ చేసే స్ఫూర్తిదాయకమైన పోరాట కథను ఇందులో చూపించాము. ఇటీవల ఈ సినిమా టీజర్ కూడా విడుదల చేశారు. అందులోని పలు సన్నివేశాలు చర్చనీయాంశంగా మారాయి.




## అలా పిలుస్తుంటే ఆనందంగా ఉంది

'బ్యాడ్‌న్యూస్' విజయంతో గుడ్‌న్యూస్ అందుకొని మంచి జోష్‌మీద ఉన్నది 'యానిమల్' భామ త్రిప్తి దిమ్రి. 'యానిమల్'కి ముందు వరకూ నేషనల్ క్రష్ అంటే రష్మిక మందన్నా మాత్రమే. ఇప్పుడు ఆ బిరుదు త్రిప్తి దిమ్రికి కూడా ఇచ్చేశారు యూత్. ఈ ట్యాగ్‌పై ఆమె ఇటీవల స్పందిస్తూ 'అసలు నేను సినిమాను సీరియస్‌గా తీసుకోలేదు. తొలి సినిమా పూర్తి చేశాను. కెరీర్‌ని విధికే వదిలేశా. ఆ టైమ్‌లోనే 'లైలా-మజ్ను' అనే సినిమాకు సంబంధించిన ఆడిషన్స్‌లో కూడా పాల్గొన్నా. సరదాగా మొదలుపెట్టిన యాక్టింగ్.. ఉన్నట్టుండి సీరియస్‌గా మారింది. అదృష్టం బావుంది.. 'యానిమల్' వచ్చింది. ఇప్పుడందరూ నా యాక్టింగ్‌కి కనెక్ట్ అవుతున్నారు. ఈ రోజు అందరూ నన్ను నేషనల్ క్రష్ అంటున్నారంటే అదంతా వారి ప్రేమ, అలా పిలుస్తున్నందుకు ఆనందంగా ఉంది. అది నాపై మరింత బాధ్యత పెంచింది.' అంటూ ఆనందం వక్తం చేసింది

## చిరు ఫ్యాన్స్‌కు క్రేజీ న్యూస్.. మెగాస్టార్ 'విశ్వంభర' నుంచి టీజర్ అప్‌డేట్

టాలీవుడ్ అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'విశ్వంభర'. పాన్ ఇండియా స్థాయిలో సోషియో ఫాంటసీ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ సినిమాకు బింబిసార' ఫేమ్ వశిష్ట దర్శకత్వం వహిస్తుండగా.. కోలీవుడ్ స్టార్ హీరోయిన్ త్రిష దాదాపు 18 ఏండ్ల తర్వాత చిరంజీవితో కలిసి ఇందులో నటిస్తుంది. ప్రస్తుతం ఈ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న విషయం తెలిసిందే. ఇప్పటికే సగానికి పైగా షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం రెండు పాటలు, క్లైమాక్స్ షూట్ మిగిలిఉన్నట్లు తెలిపింది. ఈ సినిమాను 2025 సంక్రాంతి కానుకగా తీసుకురానున్నట్లు మేకర్స్ ప్రకటించారు.ఇక విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రమోషన్స్ మొదలుపెట్టనుంది చిత్రబృందం. అయితే తాజాగా ఈ సినిమా టీజర్‌కు సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ సినిమా టీజర్‌ను మెగాస్టార్ బర్త్ డే కానుకగా ఆగష్టు 22న విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఒక వేళ ఇదే నిజమైతే మెగా ఫ్యాన్స్‌కు ఇంతకంటే పెద్ద గిఫ్ట్ లేదని చెప్పవచ్చు. కాగా దీనిపై చిత్రయూనిట్ క్లారిటీ ఇవ్వవలసి ఉంది. ఈ చిత్రం రెండు పార్టులుగా రానున్న విషయం తెలిసిందే. మొదటి పార్ట్‌లో త్రిష కథానాయికగా ఉండగా.. రెండో భాగంలో ఓ కీలక పాత్ర కోసం సీనియర్ నటి ఖుష్బూ నటించనున్నట్లు సమాచారం. ఈ పాత్ర కోసం మొదటగా హీరోయిన్ విజయశాంతిని సంప్రదించగా.. రాములమ్మ ఒకే చెప్పలేదని టాక్ నడిచింది. ఆ తర్వాత ఖుష్బూని సంపద్రించగా కథ బాగా నచ్చడంతో ఓకే చెప్పేశారనీ తెలుస్తోంది. యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి ఆర్ఆర్ఆర్ ఫేం లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి బ్యాక్ గ్రౌండ్ స్కోర్, సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమాలో ఆరు పాటలుంటాయని ఎంఎం కీరవాణి ఇప్పటికే క్లారిటీ ఇచ్చారు.



Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**